ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
బుధవారం 11, సెప్టెంబర్ 2024 16 పేజీలు





## వీరవనిత ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

కలెక్టర్ జితేశ్ వి పాటిల్

ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

16వ పేజీలో...



## నేడు, రేపు జిల్లాలో కేంద్ర బృందం

# పర్యటన

8 లో..

ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

తుఫాన్ బీభత్సం వల్ల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు, వరదలపై జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్రం బృందం నేడు జిల్లాకు రానుంది. జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనుంది. బుధ, గురువారాల్లో వరద పీడత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు. ఈ బృందం కేంద్ర ప్రభుత్వానికి పంపే నివేదికపైనే వరద బాధితుల కష్టాలు కన్నీళ్లు, కడగండ్లు కొంతమేరకు అయినా తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లాలో వరద నష్టం రూ.339.46కోట్లుగా తేల్చింది. అలాగే 15,200 ఇండ్లు కోల్పోయినట్లు నిర్ధారించింది.

వరద బాధితుల కష్టాల కడగండ్లను పూడుస్తుందా

ఆవేదన, ఆక్రందనను వెల్లబుచ్చేందుకు సిద్ధమైన వరద బాధితులు



## వరదలకు రూ.729.68కోట్ల నష్టం

పునరుద్ధరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేయాలి

పంటనష్టం సర్వే పూర్తి కాగానే రైతుల ఖాతాల్లో ఎకరాకు రూ.10వేల జమ

అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

భారీ వర్షాలు, వరదల వల్ల దెబ్బతిన్న వ్యవస్థల పునర్దురణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఖమ్మం నగర పాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో భారీ వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టం, పునరుద్దరణపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల విపత్తు వల్ల అన్ని శాఖలు కలిపి రూ.729.68కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. సమీక్షలో శాఖల వారిగా శాశ్వత పునరుద్దరణ, తాత్కాలిక మరమ్మత్తులకు అయ్యే ఖర్చుపై మంత్రి సమీక్షించారు. యుద్ధ ప్రాతిపదికన 2వ పేజీలో...

## తప్పిన..

# జల ప్రళయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం శరవేగంగా పెరిగింది. హమ్మయ్య గోదావరి జలప్రళయం దాదాపు తప్పినట్లే ఇక ఇప్పట్లో గోదావరి వరదల భయం లేదని అనుకున్న పరివాహక ప్రాంత ప్రజలకు షాక్ ఇస్తూ సోమవారం సాయంత్రం నుంచి గోదావరి వేగంగా పెరుగుతూ వస్తుంది. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 40 గేట్లను తెరవగా, లక్ష్మీబ్యారేజీ ప్రాజెక్టు వద్ద 85 గేట్లను, సరస్వతి బ్యారేజీకు వద్ద 66 గేట్లును తాలిపేరు ప్రాజెక్టు గేట్లను పూర్తి స్థాయిలో ఎత్తి వరద నీటిని గోదావరి దిగువ ప్రాంతానికి విడుదల చేయడంతో

శరవేగంగా పెరిగిన గోదావరి

మొన్న నిలకడగా .. నిన్న ప్రమాద స్థాయిలో నీటిమట్టం

నేడు తగ్గుముఖం పట్టే అవకాశం

విస్మయానికి గురైన పరివాహక ప్రాంత ప్రజానీకం

అప్రమత్తమైన అధికార యంత్రాంగం

జలదిగ్బంధంలో జాతీయ రహదారులు

రాకపోకలకు పోలీసు శాఖ నిషేధ ఆంక్షలు

భద్రాచలం గోదావరి వద్దకు వెళ్లకుండా పటిష్ట చర్యలు



2వ పేజీలో...

## ఐస్ ఫ్యాక్టరీ కూల్చేశారు.. మిగతా కబ్జాలు వదిలేశారు

8వ పేజీలో...

# తప్పిన జలప్రళయం

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలం వద్ద గోదావరి ఒక్కసారిగా పెరిగి భయభ్రాంతులకు గురి చేసింది. సోమవారం ఉదయం 25.30 అడుగుల మేర నిలకడగా ప్రవహిస్తూ వచ్చిన గోదావరి క్రమక్రమంగా పెరుగుతూ సాయంత్రం 6 గంటలకు 29.60 అడుగులకు చేరుకుంది. రాత్రి 9 గంటల సమయం నుంచి గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతూ వచ్చింది. అర్ధరాత్రి 12 గంటలకు 33.70 అడుగుల ఉన్న గోదావరి, 1 గంటకు 34.90 అడుగులు, మంగళవారం ఉదయం 5 గంటలకు 40 అడుగులకు చేరుకుంది. 6 గంటలకు 41.60 అడుగులకు చేరుకోగా, 7 గంటలకు 42.40 అడుగులకు చేరుకుంది. అదేవిధంగా 8 గంటలకు 43 అడుగలను దాటి గోదావరి ప్రవహించగా భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఉదయం 9 గంటలకు 44.20 అడుగులు, 11 గంటలకు 45.50 అడుగులు, మధ్యాహ్నం 1 గంటకు 46.41 అడుగులు, రాత్రి 10 గంటల సమయానికి 49.6 అడుగులకు చేరుకోవడంతో ఆర్డీవో రెండవ ప్రమాద హెచ్చరికను సైతం జారీ చేశారు. దీంతో అధికార యంత్రాంగం అంతా ఒక్కసారిగా ఉరుకులు పరుగులు తీస్తూ గోదావరి పరివాహక ప్రాంతానికి హుటాహుటిన చేరుకున్నారు. గోదావరి కరకట్ట వద్ద ఉన్న స్లూయిస్‌లను పటిష్ట పరచాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కంట్రోల్ రూం వద్ద సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తున్నారు. లోతట్టు ప్రాంతాలలో వరద నీరును ఎత్తి గోదావరిలోకి వదిలేందుకు మోటార్లను సిద్ధం చేశారు. గోదావరి శాంతించాలని జాలర్లు సైతం గోదావరమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అధైర్య పడాల్సిన అవసరం లేదని ప్రజలకు వివరించారు. ఇదిలా ఉండగా గోదావరి పరివాహక ప్రాంతంలో వర్షాలు కురవక పోవడంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 51 అడుగుల వరకు పెరిగి తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు వెల్లడిస్తున్నారు. వాజేడు వద్ద గోదావరి మంగళవారం ఉదయం 17.860 మీటర్ల ఎత్తులో ప్రవహించి సాయంత్రం 7 గంటలకు 17.250 మీటర్ల ఎత్తులో నీటి ప్రవాహం సాగుతున్నట్లు అధికారులు తెలియజేశారు.

**-జలదిగ్భందంలో జాతీయ రహదారులు**

గోదావరి ఉన్నట్టుండి ఒక్కసారిగా పెరగడంతో గోదావరి పరివాహక ప్రాంతానికి సమీపంలో ఉన్న జాతీయ రహదారులన్ని జలమయం అయ్యాయి. దీంతో జాతీయ రవాణా స్థంభించింది. భద్రాచలంకు సమీపంలోని ఆంధ్ర ప్రాంతంలో గల ముర్మురు, పోలిపాక రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో ఆంధ్ర పోలీసు యంత్రాంగం రాకపోకలను నిషేధించారు. అదేవిధంగా వాజేడు మండలం టేకులగూడెం వద్ద జాతీయ రహదారిపైకి వరద నీరు చేరడంతో ఛత్తీస్‌ఘడ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు రాకపోకలు స్థంభించాయి. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రమైన కుంట ఇంజారం బ్రిడ్జిపై కూడా గోదావరి వరద నీరు చేరింది. దీంతో సరిహద్దు పోలీసు యంత్రాంగం నిషేధ ఆజ్ఞలను విధించారు. జాలర్లు చేపలవేటకు వెళ్లవద్దని ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

**-భద్రాచలం గోదావరి వద్దకు వెళ్లకుండా పటిష్ట చర్యలు**

భద్రాచలం గోదావరి వద్దకు ఎవ్వరూ వెళ్ళకుండా పట్టణ పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టారు. గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తూ ప్రమాదకరంగా మారినందున పరిసర ప్రాంత ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నది ప్రవాహాన్ని వీక్షించేందుకు కరకట్ట మీదకు ఎవ్వరూ రాకూడదని సూచించారు. ముఖ్యంగా రాత్రి సమయాల్లో కరకట్ట మీద ఎవరైనా సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కరకట్ట పరిసర ప్రాంతాల్లో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అదేవిధంగా సుదూర ప్రాంతాలకు భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి వచ్చే భక్తులు సైతం గోదావరి నది స్నానాన్ని ఆచరించే తరుణంలో వారి కొరకు కరకట్ట వద్ద ప్రత్యేక పంపింగ్ వాటర్‌లైన్‌లను సంబంధిత అధికారులు ఏర్పాటు చేశారు. దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేశారు. గోదావరి పరిసర ప్రాంతాల వద్ద, గోదావరి బ్రిడ్జిపై సెల్ఫీలు లాండివి దిగకూడదని, ఆజ్ఞలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని పట్టణ సీ.ఐ సంజీవరావు హెచ్చరించారు.



## వరదలకు రూ.729.68కోట్ల నష్టం

(మొదటి పేజీ తరువాయి..)

తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. విద్యుత్ పునరుద్దరణ పనులు మరసటిరోజే చేపట్టినట్లు వ్యవసాయ విద్యుత్ పునరుద్దరణ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. రోడ్డు, కల్వర్టుల మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పంట నష్టం సర్వే త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. నీటి వనరుల మరమ్మత్తుల్లో వేగం పెంచాలన్నారు. ముంపు ప్రాంతాల వారికి త్రాగునీటి సరఫరా చేపట్టినట్లు ఆయన అన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి, ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. ప్రభుత్వం నుండి నష్ట పరిహారం వారి వారి ఖాతాల్లో జమకు చర్యలు చేపట్టామన్నారు. పంట నష్టం సర్వే పూర్తికాగానే, రైతుల ఖాతాల్లో ఎకరాకు 10వేల చొప్పున జమ చేస్తామన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆదుకుంటుందని ఎవరూ ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో ఐలమ్మకు ఘననివాళి

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి జి.వెంకటేశ్వర రెడ్డి, ఎంపీడీఓ కె.జమలా రేఎడ్డి, ఎంపీఓ సునీల్ కుమార్, సూపరింటెండెంట్ రవీందర్, ఏపీఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

### జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న



మహబూబాబాద్,సెప్టెంబర్10,ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ పంట సాగుతో రైతులు అధిక దిగుబడులు సాదించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గడపగడపకు ఆయిల్ ఫామ్ సాగు మనందరి కర్తవ్యం అన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చున్నారు. ఇతర పంటలతో పోల్చుకుంటే ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఈ పంటకు కోతులు, కుక్కల బెడద లేదన్నారు. పామాయిల్ తోటలకు ప్రభుత్వం రాయితీలను కల్పిస్తుందన్నారు. ఎకరానికి ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ఎరువులు, అంతర పంటలను కలుపుకొని మొదటి నాలుగు సంవత్సరాలకు గాను బిందు సేద్యంతో కలపి రూ.50918/- రూపాయలను ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. రైతులు వెంటనే



పంటమార్పిడి చేసుకొని ఆయిల్‌ఫామ్ తోట సాగు చేసి ఒక ఎకరానికి రూ.లక్ష ఆదాయం పొందాలని తద్వారా మీ కుటుంబం ఆర్థికంగా ఎదుగవచ్చని రైతులకు సూచించారు.

## పెండింగ్ కేసులు ఎక్కువమొత్తంలో పరిష్కారమయ్యేదిశగా కృషిచేయాలి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ

జనగామ టౌన్, ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న, రాజీపడతగ్గ కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ వివరించారు. ఈనెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ మంగళవారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్రరుషి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న రాజీపడ తగిన కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవడానికి తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ వారికి వివరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ, జనగామ కోర్టు ప్రాంగణంలో ఉన్న కార్యాలయాన్ని సంప్రదించాలని తెలియచేశారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ క్రిమినల్, కాంపౌండ్ పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి కృషిచేస్తామని తెలిపారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్ర రుషి మాట్లాడుతూ కేసులు పరిష్కరించుకునేందుకు న్యాయవాదుల తరుపునుంచి ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కరించేందుకు గాను కృషిచేస్తామన్నారు. అనంతరం జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని ప్రతీరోజు సెటిల్మెంట్ జరుగునని, ప్రీ లోక్ అదాలత్ జరుగునని, అందరూ ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియచేశారు.

## రేషన్ బియ్యం అమ్ముకుంటున్న సెల్స్‌మెన్‌పై చర్యలు తీసుకోవాలి

చర్ల, ప్రభాతవార్త :



చర్ల మండలంలోని లింగాపురం పంచాయతీలో రేషన్‌బియ్యం అమ్ముకుంటున్న సెల్స్‌మెన్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమొక్రసీ పార్టీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ మండల రెవెన్యూ అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కేవైసీ చూపిస్తేనే బియ్యం ఇస్తా, లేదంటే బియ్యం ఇవ్వనని ప్రజలతో దురుసుగా ప్రవర్తిస్తూ 50 శాతం బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారని ఎమ్మార్వో దృష్టికి తీసుకువెళ్ళామని సతీష్ తెలిపారు. వెంటనే సెల్ఫ్‌మెన్‌ను సస్పెండ్ చేసి కొత్త సేల్స్‌మెన్‌ను నియమించాలని, లేదంటే లింగాపురం పంచాయతీ ప్రజలతో ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సిద్ధి జానకమ్మ, పాముల అమరావతి జక్కా అనసూర్య, కట్ట కళావతి మైపా కుమారి, జెట్టి కమల, సిద్ధి సరోజన, తడికల రాంబాబు, కొంగూరు సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం వినాయక మండపాల వద్ద హుండీల ఏర్పాటు

### ఆర్కేపురం పంచాయితీ కార్యదర్శి పార్వతి

కామేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త): వరద బాధితుల సహాయార్థం కామేపల్లి మండలం రామకృష్ణాపురం పంచాయితీ పరిధిలోని శ్రీరామ్‌నగర్, హరిశ్చంద్రాపురం, ఆర్కేపురం గ్రామాల్లో వినాయక మండపాల వద్ద హుండీలను ఏర్పాటు చేయడం జరిగిందని పంచాయితీ కార్యదర్శి హట్కర్ పార్వతి మంగళవారం



తెలిపారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలు మండల అధికారుల సూచన మేరకు వరద బాధితుల సహాయార్థం దాతల నుండి విరాళాలను సేకరించేందుకు హుండీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఆ హుండీలలో కానుక రూపంలో వేసి వరద బాధితులకు మీ వంతు సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ స్వరూప, మల్టీ పర్పస్ వర్కర్లు జర్పుల దశరథ్, వీరు, మేకల రామారావు, వర్ల ఇసాక్, ఆశా కార్యకర్త కమల, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాడిశెట్టి నాగరాజును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

కల్లూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త) కల్లూరు గ్రామ పంచాయితీ పుల్లయ్య బంజర్ రోడ్డులో నివాశముంటున్న



కల్లూరు మండల లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాడిశెట్టి నాగరాజు తీవ్రమైన జ్వరంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు లక్కినేని రమేష్ మంగళవారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి దామాల రాజు, ఉబ్బన ఏసు, కల్లూరు టౌన్ బిసి సంఘం అధ్యక్షులు బయ్యారపు నరేందర్, అఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలి

గుండాల, (ప్రభాతవార్త): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో చిట్యాల ఐలమ్మ పోరాటం ఓ మైలురాయి అని ఆమె స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమం ఉధృతమైందని టిజెఎస్ రాష్ట్ర కార్యదర్శి గొపగాని శంకర్రావు, నరసింహులు, ఎస్కే.ఆజాద్ అన్నారు. మంగళవారం గుండాల మండల కేంద్రంతోపాటు, ఇల్లెందులో చాకలి ఐలమ్మ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు అర్పించారు. తెలంగాణ ఉద్యమ పోరాటి వీరవణిత చాకలి ఐలమ్మ వర్ధంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఆమె తెలంగాణకోసం పోరాటాలను నేటి తరం వారికి అర్థమయ్యేలా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఆమె చేసిన పోరాటం ఫలితంగా నాడు 10లక్షల ఎకరాల భూమిని పేదలకు అందించిందని అన్నారు. ప్రతి ఒక్కరూ చాకలి ఐలమ్మ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు గద్దం శ్రీను, నరేశ్, భద్రయ్య, కృష్ణ, రమేశ్; పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



## సర్వే జరిపి నష్టపోయిన పంటలకి పరిహారం చెల్లించాలి...

### సీపీఎం నేత కొండబోయిన నాగేశ్వరరావు

కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : గత కొంతకాలంగా కురుస్తున్న అధిక వర్షాల కారణంగా రైతుల పంటలు భారీగా దెబ్బతిన్నాయని తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులు సర్వే చేసి ప్రభుత్వం నుండి పరిహారం అందించి రైతులను ఆదుకోవాలని సీపీఎం సింగరేణి మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం వ్యవసాయాధికారులకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరావు మాట్లాడుతూ,....



మండల వ్యాప్తంగా కురిసిన భారీ వర్షానికి పత్తి, మిర్చి వరి, మొక్కజొన్న తదితర పంటలు అధిక వర్షాలతో నష్టపోయయన్నారు. రూ. వేలు పెట్టుబడులుపెట్టి పంట నష్టంతో రైతులు ఆందోళన చెందుతున్నారని కనీసం నష్టపోయిన పంట పరిశీలించుటకు అధికారులు జాప్యం చేస్తున్నారని విమర్శించారు. ప్రతి రైతుకు పరిహారం చెల్లించాలని పంట భూముల్లో వాడుకునే విద్యుత్ లైన్ స్తంభాలు ట్రాన్స్ ఫార్మర్లు దెబ్బతిన్న వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు అటు రుణమాఫీ వర్తించక ఇటు రైతు భరోసా నిధులు విడుదల కాక వర్షాలతో పంటలు నష్టపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణం సర్వే జరిపి పరిహారం అందించడంతో పాటు ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ఎకరాకు రూ. 15వేలు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కే నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, ముండ్లన్న ఏకాంబరం, తుపాకుల దరుకులు, అజ్మీర లచ్చిరాం, భూక్యా సరిరామ్, సక్రు రాములు, బాలాజీ తదితర రైతులు పాల్గొన్నారు.

## గణేష్ మండపాల్లో వరద బాధితుల సహాయార్థం హుండీల ఏర్పాటు

### భక్తులకు ప్రజలకు అవగాహన కల్పించిన కార్యదర్శి తిలక్ కిషోర్

కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త : గణేష్ మండపాలకి విరాళాలు అందజేయడం భక్తికి తార్కానమైతే, సర్వస్వం కోల్పోయిన వరద బాధితులకు సాయం చేయడం సాక్షాత్ భగవత్ స్వరూపమని కార్యదర్శి తిలక్ కిషోర్ మంగళవారం పేర్కొన్నారు. కారేపల్లిలోని 9వినాయక మండపాల వద్ద ముంపు ప్రాంతాల బాధితుల సహాయార్థం హుండీలను ఏర్పాటు చేశారు. వరద బాధితుల సహాయార్థం ప్రతి గణేష్ మండపం వద్ద "నా ఖమ్మం కోసం నేను" అనే కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశాలతో ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండపాల వద్ద హుండీలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు భక్తుల వద్ద నుండి వారి ఇండ్లలో వస్తువుల రూపంలో కానీ డబ్బు రూపంలో కానీ



సేకరించి వరద బాధితులకు ఇవ్వాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం ప్రారంభించినట్లు కార్యదర్శి తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి మండపాల వద్ద విరాళాలు ఇవ్వాలని భక్తులకు విజ్ఞప్తి చేసి ప్రజలకు అవగాహన కల్పించారు.

## వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదాం

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త): వీరనారి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగుదామని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, సీపీఎం రాష్ట్ర నాయకురాలు బుగ్గవీటి సరళ అన్నారు. బాంచెందొర కాల్మోక్త అన్న వారితో బందుకులు పట్టించిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చిటానయల ఐలమ్మ జీవిత స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, మందలపు జ్యోతి, కొలగాని బ్రహ్మచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, పద్మ, పట్టణ నాయకులు డి.వీరన్న, సందకూరి లక్ష్మీలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## విలేకరి ముసుగులో రేషన్ బియ్యం దందా:టాస్క్‌ఫోర్సు దాడి

బోనకల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త విలేకరి ముసుగులో రేషన్ బియ్యం దందా నిర్వహిస్తున్న వ్యక్తిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో మంగళవారం కేసు నమోదు అయింది. స్థానికుల సమాచారంతో టాస్క్‌ఫోర్సు అధికారుల దాడి చేయగా 8 క్వింటాళ్ల రేషన్



బియ్యం పట్టుబడినట్టు ఎస్ఐ కడగండ్ల మధుబాబు, మధిర సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ అక్కిరాజు రామచంద్రరావు తెలిపారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన వ్యక్తి తాను విలేకరినంటూ గత కొన్ని సంవత్సరాలుగా గోవిందాపురంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో ప్రజల నుంచి అతి తక్కువ ధరకు రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నాడు. ఆ బియ్యాన్ని ఆంధ్రా ప్రాంతానికి తరలిస్తున్నాడు. ఈ క్రమంలో ప్రజల నుంచి బియ్యం కొనుగోలు చేసిన విషయాన్ని టాస్క్‌ఫోర్సు అధికారులకు తెలియడంతో వారు దాడి చేసి అతనికి చెందిన స్థావరాలపై దాడి చేశారు. ఈ దాడుల్లో 8 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నారు. ఈ బియ్యాన్ని మధిర సివిల్ సప్లై అధికారులు సమాచారం ఇచ్చి స్థానిక పోలీసులకు భద్రత కోసం అప్పగించారు. మధిర సివిల్ సప్లై నాయబ్ తహసీల్దార్ అక్కిరాజు రామచంద్రరావు పట్టుబడ్డ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించి మధిర తరలించారు. అతనిపై స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇతనిపై కేసు నమోదు అయినట్టు ఎస్ఐ తెలిపారు.

## కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య

పెనుబల్లి, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త కడుపునొప్పి తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకొని మృతిచెందిన ఘటన పెనుబల్లి మండలంలో చోటుచేసుకుంది. ములకలపల్లి మండలం, రాసన్నపేట గ్రామానికి చెందిన వాడే సురేష్, భార్య నాగమణి పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామంలో కోళ్ళఫారంలో పనిచేస్తున్నారు. వాడే సురేష్ భార్య నాగమణి



(28) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో తీవ్ర మనస్థాపానికి గురై సోమవారం రాత్రి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటీన పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. మంగళవారం ఉదయం పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో నాగమణి మృతిచెందినట్లు మృతురాలి భర్త తెలిపాడు. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## మైనర్ బాలికపై అత్యాచారం కేసులో 20ఏళ్ల జైలు శిక్ష

ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త): కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామానికి చెందిన మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో ఇద్దరు నిందితులు ఏ1 పండుగ నాగేంద్రబాబు, ఏ2 పండగ రాంబాబు (24)లకు ఏ1కు సంవత్సరాల శిక్షతో పాటు రూ.50వేలు జరిమానా ఏ2కు 10 సంవత్సరాల శిక్ష విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయాదికారి కె.ఉమాదేవి మంగళవారం తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ఫిర్యాది కూతురు కాలేజికి ఆటోలో వెళ్లుతున్నప్పుడు నిందితుడు మైనర్ బాలికను అడ్డగించి ఆమెను బెదిరించి లైంగిక దాడికి పాల్పడ్డాడని నవంబర్ 8, 2019న స్థానిక కామేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి కేసును విచారించి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. కేసును విచారించిన న్యాయాధికారి నేరం రుజువు కావడంతో పై విధంగా తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎండి.ఇర్షాద్, లైజన్ ఆఫీసర్ కె.మోహన్‌రావు, హోంగార్డు చిట్టిబాబు సహకరించారు.




## మనోహరంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం మనోహరంగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## భద్రాచలం ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-సీపీయం రాష్ట్ర కమిటీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు**

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు భద్రాచలం ఏజెన్సీలోని అనేక గ్రామాలలో విషజ్వరాలతోటి ప్రజలు భయాందో ళనకు గురవుతున్నారని తక్షణమే భద్రాచలం ఏజెన్సీలోని హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటిం చాలని, గిరిజనగ్రామాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, విషజ్వరాలు ప్రబలకుండా తగు చర్యలు చేపట్టాలని సీపీయం రాష్ట్ర సమితీ సభ్యుడు మచ్చా వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీయం భద్రాచలం పట్టణ కమిటీ సమావేశం ఎం.బీ.నర్సా రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ .. భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా గతవారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు, వరదలకు విషజ్వరాలతో ఇంటికో మనిషి మంచాన పడ్డారని, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ మొదలగు విషజ్వరాలు ప్రబలుతున్నాయని అన్నారు. భద్రాచలం కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రితో పాటు భద్రాచలం ఏజెన్సీలోని అన్ని పీహెచ్‌సీలలో డాక్టర్లు ఉండేలా చూడాలని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో విషజ్వరాలకు సంబధించిన అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహించాలని అన్నారు. కురుస్తున్న భారీ వర్షాలకు అనేక గ్రామాలు వరద ముంపుకు గురవుతున్నాయని, ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీల ద్వారా ప్రత్యేకంగా పారిశుద్ధ్య పనులు చేపట్టారని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్‌బాబు, సున్నం గంగా, వై.వెంకటరామారావు, పీ.సంతోష్‌కుమార్, నాదెళ్ల లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డీ.సీతాలక్ష్మి, ఎన్.నాగరాజు, యూ.జ్యోతి, కుంజా శ్రీనివాస్, జీవనజ్యోతి, సీ.హెచ్.మాధవరావు, భూపేంద్ర, కోరాడ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న తరహా పరిశ్రమలు స్థాపించుకుని లబ్దిపొందాలి

**-దుమ్ముగూడెంలోని చిన్న తరహా పరిశ్రమలను పరిశీలించిన ఐటిడిఏ పీవో రాహుల్**

**-మోటార్ సైకిల్‌పై ఆర్లగూడెంలో రైతు వద్దకు వెళ్ళి వివరాలు తెలుసుకున్న పీవో రాహుల్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు గిరిజన రైతాంగం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొంది వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదగడమే కాకుండా పది మందికి ఉపయోగపడేలా మార్గదర్శకులుగా నిలవాలని భద్రాచలం ఐటిడిఏ పీవో బీ.రాహుల్ అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఎంఎస్ఎంఈ యూనిట్ల ద్వారా చిన్నతరహా పరిశ్రమలు స్థాపించుకుని జీవిస్తున్న వారికి పీవో రాహుల్ మంగళవారం సందర్శించి యూనిట్‌లను పరిశీలించారు. దుమ్ముగూడెం మండలంలోని సమ్మక్క సారలమ్మ చిల్లీ యూనిట్‌ను ఆయన పరిశీలించారు. చిల్లీ యూనిట్ నిర్మాణానికి రూ.40లక్షలు వ్యయం కాగా, అందులో రూ.24లక్షలు సబ్సిడీ, రూ.4లక్షలు కంట్రీబ్యూషన్, రూ.11,79వేలు బ్యాంకు రుణం యూనిట్ మంజూరు చేయడం జరిగిందని, అలాగే దుర్గాభవని సెంట్రింగ్ యూనిట్ 25 లక్షలు వ్యయం కాగా అందులో 15 లక్షలు సబ్సిడీ, రూ.2.50 లక్షలు కంట్రీబ్యూషన్, రూ.7.50లక్షలు బ్యాంకు రుణం మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. లచ్చిగూడెం గ్రామంలోని శ్రీసీతారామ కంక్రీట్ మిషన్ యూనిట్ రూ.12లక్షలు కాగా, 7.20లక్షల కంట్రీబ్యూషన్ బ్యాంకు రుణం 3.50లక్షల బ్యాంకు, 60 లక్షలు మంజూరైందని, ఆర్లగూడెంలోని శ్రీరాం డైరీ యూనిట్ రూ.10,33వేలు విలువ కాగా అందులో 1.30 లక్షలు కంట్రీబ్యూషన్, రూ.3,10వేలు బ్యాంకు రుణం, 6.20లక్షలు సబ్సిడీ మంజూరైందని, ప్రస్తుతం ఆ యూనిట్‌ల వల్ల లబ్ధిపొందుతున్న లబ్ధిదారులు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని, యూనిట్ నిర్వహణ దారులు పక్కా ప్రణాళికలతో పరిశ్రమలు నిర్మించుకోవాలని, మార్కెట్ సౌకర్యం కల్పించుకుని తమ కుటుంబాలనే కాకుండా పది కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని, పక్కనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గ్రామాల్లోని యూనిట్‌ల ద్వారా ఉత్పత్తి అయ్యే వస్తువులు, మార్కెటింగ్ చేసుకునే విధంగా తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు పొందేలా చూసుకోవాలని రైతులకు, యువతీ, యువకులకు సూచించారు. ఆర్లగూడెంలోని మోటార్ సైకిల్‌పై రైతుల వద్దకు వెళ్ళి డైరీ ఫామ్ పెట్టుకుంటున్న రైతులు పశువుల ద్వారా వచ్చే మూత్రంను నిలువ చేసుకుని సేంద్రియ ఎరువులు తయారు చేసుకోవచ్చునని, ఆ ఎరువుల ద్వారా పంటలు పండిస్తే ఎటువంటి రోగాలు దరి చేరవని ఆయన రైతులకు తెలిపారు. ఆర్లగూడెంలోని గంగరాజు అనే రైతు పొలంలోకి వెళ్ళి పొలాన్ని ఆయన సందర్శించి డ్రాగన్ ఫ్రూట్‌కు సంబంధించిన పండ్ల తోటను పీవో పరిశీలించి ఆ రైతుతో మాట్లాడారు. పండ్లతో తోటతో పాటు మునగచెట్లు పెంచుకుని జీవనోపాధి పొందాలని ఆ రైతులకు సూచించారు.

**-అంగన్‌వాడీ, జీపీఎస్ పాఠశాల తనిఖీ**

చిన్ననల్లబెల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఐటిడిఏ పీవో అకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు తప్పనిసరిగా న్యూట్రిషన్ ఫుడ్ అందించాలని, సిబ్బందికి తెలిపారు. అలాగే జీపీఎస్ పాఠశాలను ఆయన తనిఖీ చేసి విద్యార్థులచే గుణకారాలు, భాగహారాలు బోర్డుపై రాయించి విద్యార్థుల చదువు పట్ల ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. పాఠశాల చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన ఉపాధ్యాయులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ ఏపీఎం హేమంతిని, జేడీఎం హరికృష్ణ, డీఈ హరీష్, ఏఈ వెంకటేశ్వర్లు, రామ్‌కుమార్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 13న ఉచిత నేత్రవైద్యపరీక్షశిభిరం

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణంలోని కూనవరం రోడ్డు నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్ట్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో మెడివిజన్ కంటి ఆసుపత్రి హైద్రాబాద్ ఆధ్వర్యంలో ఉచిత నేత్రవైద్య పరీక్ష శిభిరం నిర్వహించనున్నట్లు రిటైర్ ఉద్యోగుల సంఘ కార్యవర్గం మంగళవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. కంటి పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సకు అర్హులైన వారిని ఆ రోజురాత్రి 9 గంటలకు బస్సులో హైద్రాబాద్ తీసుకుని వెళ్ళి శస్త్ర చికిత్స చేసి తిరిగి భద్రాచలం నందు దిగపెడతారని, కావున పెన్షనల్‌లు,ఈ హెచ్‌సీ అర్హత గల వారందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో సంఘ అధ్యక్షుడు జీ.భూషన్‌రావు, సెక్రటరి జీ.వెంకన్న, ట్రెజరర్ ఎస్.హనుమంతరావులు ఉన్నారు.

## నిమజ్జనానికి వచ్చే వారికి ఎలాంటి అసౌకర్యం కలుగవద్దు

**-గణేష్ నిమజ్జన ఏర్పాటను పరిశీలించిన ఓఎస్డీ పరితోష్ పంకజ్**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



గణేష్ నవరాత్రుల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భద్రాచలం వద్ద గోదావరి నదికి నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఇతర శాఖల అధికారులతో సమన్వయం పటిస్తూ పటిష్టమైన ఏర్పాట్లను చేయడం జరుగుతుందని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్‌రాజ్ ఆదేశాల మేరకు గోదావరి కరకట్ట వద్ద జరుగుతున్న నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. అక్కడ ఉన్న అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ .. పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. భక్తుల కొరకు వైద్య శిభిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేయాలన్నారు. నిమజ్జనోత్సవానికి గణేష్ ప్రతిమలను తీసుకుని వచ్చే ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు, సూచనలను పాటిస్తూ సహకరించాలని కోరారు. ఆయన వెంట స్థానిక ట్రాఫిక్ ఎస్సై మధుప్రసాద్, సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర స్పోర్ట్స్ వైస్ చైర్మన్‌ను కలిసిన పవర్ భద్రాద్రి లిఫ్టింగ్ సభ్యులు

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు ఆగష్టు 28 నుంచి సెప్టెంబర్ 8 వరకు యూరప్ ఖండంలోని మల్టా దేశంలో జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో మిగతా క్రీడాకారులతో తలపడి భారతదేశానికి బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే అక్టోబర్ నెల 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికాలోని సన్‌సిటీలో జరిగే కామన్వెల్త్ గేమ్స్‌లో పవర్ లిఫ్టింగ్ పోటీలకు తెలంగాణ తరుపున భారతదేశానికి ఎంపిక అవ్వగా రాను పోను వీసా ఖర్చులకు గాను రూ.2లక్షలను పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియాకు చెల్లించాల్సి ఉండగా మంగళవారం రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సోని బాలాదేవీని కలిసి అభ్యర్ధించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి జీ.వీ.రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డా.శివరామకృష్ణప్రసాద్, కోశాధికారి మహంతి కృష్ణాజీ (నేషనల్ పవర్ లిఫ్టర్), మోడెం వంశీ (ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్)లు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటం భావితరాలకు స్ఫూర్తి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

వీరవనిత చాకలి ఐలమ్మ పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిగా ఉంటాయని సీపీయం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ సీపీయం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన ములకపాడు గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం జరిగిన వర్ధంతి సభలో సీపీయం పార్టీ మండల కార్యదర్శి కారం పుల్లయ్య మాట్లాడుతూ ... భూమి, భుక్తి, వెట్టి చాకిరి, విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ సాయుధ పోరాటం చేశారని, నిజాం నవాబుకు, భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాడారని ఆయన గుర్తు చేశారు. ఆమె ఆశయ సాధన కోసం ఆమెను స్ఫూర్తిగా తీసుకుని భావితరాలు పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. మర్మం చంద్రయ్య, పూనెం కనకదుర్గ, మిడియం జయ, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా తీసుకొని అమలు చేయాలి

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా తీసుకొని జనాభా దామాషా ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీల వర్గీకరణ అమలు చేయాలని మాదిగ




జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని అందించారు. మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా తీసుకొని జనాభా దామాషా ప్రకారం ఎస్సీ వర్గీకరణను తెలంగాణ రాష్ట్రం చేయాలని వినతి పత్రం ఇచ్చారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జున్ను, రవి, వేల్పుల ముఖేష్ పాల్గొన్నారు.

## రాష్ట్రంలో సింగరేణికే బొగ్గును తవ్వే హక్కు ఉండాలి

### - సీఈపెం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల రాబోయే కాలంలో సింగరేణికి బొగ్గు బ్లాక్ లేకుండా ఉంటే క్రమంగా మూతపడే పరిస్థితి ఏర్పడే అవకాశం




ఉందని, కార్పోరేట్ సంస్థలకు అనుగుణంగా వేలంపాట విధానం తీసుకొచ్చి సింగరేణికే ఆటంకాలు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తున్న బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం ఐక్యంగా ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సభ, సంతకాల సేకరణ కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో క్రమంగా పెడుతూ ఒక్కొక్క ప్రభుత్వ సంస్థలు కార్పోరేట్ సంస్థలకు ముట్టచెప్తూ ప్రజల్ని మోసం చేస్తూ ఉన్న కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజే రమేష్, మంద నరసింహారావు, భూక్యా రమేష్, డి.వీరన్న, జునుమాల నగేష్, ప్రకాష్, వై.వెంకటేశ్వర్లు, రాంచరణ్‌లు పాల్గొన్నారు.

## నేడు దివ్యాంగులకు బస్‌పాస్ మేళ

ములకలపల్లి, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త):
నేడు అనగా బుధవారం మండల కేంద్రం ములకలపల్లిలో దివ్యాంగుల సౌకర్యార్థం బస్‌పాస్ మేళ నిర్వహించనున్నట్లు కొత్తగూడెం ఆర్‌టిసి డిపో మేనేజర్ మలగం దేవేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ములకలపల్లి సెంటర్‌లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకూ ఇసనపల్లి శామ్యూల్, బి నరేందర్‌ల నిర్వహణలో ఈ శిబిరం జరుగుతుందని తెలిపారు. ఇందుకు గాను దివ్యాంగులు సదరం ధృవీకరణ పత్రం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్‌సైజ్ ఫొటో 1, ఆన్‌లైన్ చార్జి రూ.50 తీసుకొని శిబిరానికి రావాలన్నారు. ఈ పాస్ ద్వారా ఒక ఏడాది కాలంపాటు తెలంగాణ రాష్ట్రంలో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్‌లలో 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చునని తెలిపారు. కావున ములకలపల్లి మండలంలోని దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరాలకు 9959225959, 9346728893, 9010374644 నెంబర్‌లకు సంప్రదించాలని తెలిపారు.

## హోటళ్లలో డొమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తే చర్యలు తీసుకుంటాం

### - సివిల్ సప్లై డీటీ హెచ్చరిక

చంద్రుగొండ, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
గృహాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్లను వ్యాపార సంస్థలు,



హోటళ్లలో వినియోగిస్తే వాటి నిర్వాహకులపై కేసులు నమోదు చేస్తామని కొత్తగూడెం సివిల్ సప్లై డీటీ వెంకటేశ్వర్లు తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక హోటళ్లను పరిశీలించారు. హోటళ్ల నిర్వాహకులతో మాట్లాడారు. ఇప్పటి వరకు తెలిసో తెలియకో ఎవరైనా డొమెస్టిక్ సిలిండర్లను వాడుతుంటే ఆ సిలిండర్ల వాడకాన్ని విరమించుకోవాలని సూచించారు. అనంతరం స్థానిక గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలోకి రికార్డులను డీటీ పరిశీలించారు.

## మండలంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

### - ఆర్యవైశ్య కల్యాణ మంటపంతో లక్ష్మీగణపతి అలంకరణ

జూలూరుపాడు, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాల్లో వాడవాడలా గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయక చవితి రోజు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మంటపాల్లో గణనాధుని ప్రతిమలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు చేపట్టారు. గత నాలుగు రోజులుగా గణనాథుని రోజుకి ఒక్క తీరుగా



ఆకర్షణీయంగా అలంకరిస్తున్నారు. కులమతాలకు అతీతంగా మండలంలోని గ్రామాల్లో వాడవాడలా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకొని చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా వినాయక చవితి ఉత్సవాలను జరుపుకుంటున్నారు. ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో జూలూరుపాడు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మంటపం వద్ద 100, 200, 500 నోట్లతో అందంగా అలంకరించి పూజలు చేశారు. మంటపాల వద్ద జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ భక్తిని చాటుకుంటున్నారు.

## ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌ను సన్మానించిన లేళ్ల

### - ఫైనాన్స్ కమిటీ మెంబర్‌గానియామకం పట్ల హర్షం

జూలూరుపాడు, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిటీ మెంబర్‌గా వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నియమితులవ్వడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం సాయంత్రం జూలూరుపాడులో ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లేళ్ల వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్‌రావులు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, వేల్పుల నరసింహారావు, నర్వనేని పుల్లారావు, నన్నా రంగారావు, నవీన్ రాథోడ్, లచ్చు నాయక్, మిర్యాల కిరణ్‌లు పాల్గొన్నారు.






## వాడవాడలా తెలంగాణ సాయుధ పోరాట ఉత్సవాలు జరపండి: సాబీర్‌పాషా

కొత్తగూడెం, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాల వైపు నడిపించి తెలంగాణకు విముక్తి కలిగించి విశాల భారతంలో విలీనం చేసిన నాటి కమ్యూనిస్టు పోరాట యోధులు, అమరవీరులను స్మరించుకుంటూ



సెప్టెంబర్ 11 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జిల్లా వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ప్రజా సంఘాలు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శేషగిరిభవన్ నుంచి గూగూల్ మీట్ ద్వారా ఆయన పలు సూచనలు చేశారు. నిజాం రాచరిక పాలనలో వెట్టిచాకిరి, అంటరానితనం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, కటిక దారిద్ర్యం, హైదరాబాద్ రాష్ట్ర ప్రజలను వెంటాడుతున్న తరుణంలో కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో ఆంధ్ర మహాసభ సంఘటిత ఉద్యమాలకు పిలుపునిచ్చి నిజాం రాచరిక వ్యవస్థను కూల్చివేయడం జరిగిందన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 11 నుంచి 17వ తేదీ వరకు గ్రామ గ్రామాన ఉత్సవాలు నిర్వహించి సభలు సమావేశాలు, జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు చేపట్టి నాటి కమ్యూనిస్టుల స్ఫూర్తిని చాటాలని, 21న హైదరాబాద్‌లో జరిగే విలీన దినోత్సవ సభకు జిల్లా నలుమూలల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలని కోరారు.

## సింగభూపాలెం చెరువుకట్ట పటిష్టం చేసేందుకు కృషి జరుగుతోంది

### - గతపాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రమాదకర స్థాయికిచే చేరిన చెరువుకట్ట

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

కొత్తగూడెం/సుజాతనగర్, సెప్టెంబర్ 10 - (ప్రభాతవార్త):
సుజాతనగర్ మండలం పరిసర గ్రామాల రైతులకు ప్రధాన నీటి వనరుగా ఉన్న సింగభూపాలెం చెరువు కట్టను పటిష్టం చేసి రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని, ఇప్పటి వరకు జరిగిన నష్టంపై ప్రభుత్వానికి నివేదికఅందించి రైతులకు న్యాయం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. మండలంలోని సింగభూపాలెం చెరువు కట్ట, పరివాహక ప్రాంతాలు, వ్యవసాయ భూములను మంగళవారం పరిశీలించారు. చెరువుకట్ట పరిస్థితిని ముందస్తుగానే గుర్తించి ఇటీవల స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల చెరువుకట్టకు ఇలాంటి దుస్థితి ఏర్పడిందని, రూ.26 కోట్ల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించి కుంగిపోతోందని, ఈ పనుల్లో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూక్యా దస్రు, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, భాగం శేషభూషణం, తాళ్లూరి పాపారావు, ధర్మారావు, పొదిల శ్రీనివాసరావు, వీర్ల మల్లేష్, బొడ్డు కేశవరావు, కొమారి కృష్ణ, మూడ్ గణేష్, భాగం కృష్ణ పాల్గొన్నారు.



## గణేష్ మంటపంలో ఘనంగా పూజలు

__పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
వర్తక సంఘం కన్వీనర్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు చలువాది ప్రకాష్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మీల ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక చవితి నవరాత్రి వేడుకల్లో భాగంగా మంగళవారం



200 మంది మహిళా భక్తులు 3116 అప్పాలతో ఆంజనేయ స్వామి వారికి మాలాలంకరణ, నైవద్య ప్రసాదంతో వేద పండితులు నానీశర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. 11 సార్లు హనుమాన్ ఛాలీసా పారాయణం చేరశారు. పూజలకు కావాల్సిన ఏర్పాట్లు అన్ని కూడా ఉత్సవ కమిటీ సెక్రటరీలు బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్, వాచ్‌మెన్ రాజులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ పూజకు వచ్చిన మహిళలు అందరి పేర్లు డ్రా తీసి స్వామివారి వద్ద పెట్టి పూజ చేసిన ఒక పట్టు వస్త్రాన్ని కొత్తగుండ్ల సుబ్బలక్ష్మీచే డ్రా తీయించారు. వారికి ఈ బహుమతిని అందించారు. ఈ పూజల్లో మౌనిక, బచ్చు శ్రీనివాస్, గూడెపు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## శ్రీను మృతికి కొత్వాల సంతాపం

__పాల్వంచ క్రైం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
తెలంగాణ ఉద్యమకారుడు ముద్దంగుల శ్రీనివాస్ ఆకస్మిక మృతి పట్ల



డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు సంతాపం తెలిపారు. మంగళవారం స్థానిక నవభారత్ రాజీవ్‌నగర్‌లో ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళు లర్పించారు. ముద్దంగుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన నిర్వహించిన చురుకైన పాత్రను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ కోటి నాయక్ ఉన్నారు.

## విఘ్నాలు తొలగించే దైవం విఘ్నేశ్వరుడు

### - డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల

__పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
ఎలాంటి అవాంతరాలు లేకుండా, మనం తలపెట్టే ప్రతీ శుభకార్యాల్లో విఘ్నాలు కలగకుండా చూసే దైవం విఘ్నేశ్వరుడు అని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గణేష్ నవరాత్రి



ఉత్సవాలు సందర్భంగా నాల్గవ రోజు మంగళవారం పాత పాల్వంచలో స్నేహాయూత్ ఆధ్వర్యంలో సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నదానం చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని కొత్వాల ప్రారంభించారు. ఈ కార్యక్ర మంలో కొత్వాల సత్యనారాయణ, పట్నంశెట్టి వినయ్, పసుపులేటి సంతోష్, యాట కోదండరామయ్య, మద్దోజు రవితేజ, సాయిరి పవన్, యాట నర్సింహా, కందుకూరి రాము, పైడిపల్లి మహేష్‌లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన రమేష్‌చంద్

__లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
మండలంలోని శ్రీనగర్ పంచాయతీ పరిధిలోని శ్రీనగర్‌కాలనీలో నివాసం ఉంటున్న తేలిక నరేష్ ఆత్మహత్య చేసుకొని మరణించిన విషయం తెలుసుకొని మాజీ ఉప సర్పంచ్ లగడపాటి రమేష్‌చంద్ నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు.

## తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర మరువలేనిది

### - ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

__జూలూరుపాడు, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
తెలంగాణ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర



మరవలేనిదని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళ చీవారం సాయంత్రం పాపకొల్లులో జరిగిన ఐలమ్మ వర్ధంతితో ఆయన పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో లేళ్ల వెంకటరెడ్డి, మంగీలాల్ నాయక్, దుద్దుకూరు మధు సూధన్‌రావు, కొదుమూరి కోటేశ్వరరావు, ధర్మరాజుల వెంకటనారాయణ, ముదిగొండ వెంకటప్పయ్య, రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

__ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:__
ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మండలంలోని నిజాంపేట, గంగారం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.




మంగళవారం స్తానిక క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లబ్దిదారులకు స్వయంగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందని అన్నారు. నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలనను కొనసాగిస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి పేద వాడికి సంక్షేమ పథకాలను ఇంటికి చేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని నిరేపేద కుటుంబాలకు సీఎంఆర్ఆఫ్ ద్వారా ఆర్తిక సహాయాన్ని అందించడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల రాము, పోటు రవి, తాటి బిక్షం, చుక్క నాగరాజు, కోటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17వ తేదీనే నిమజ్జనం

### - వారాలతో సంబంధం లేదు.. అందరూ అదేరోజు చేయాలి

__కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
ప్రతీఏడాది మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా జరుగుతున్న వినాయక ఉత్సవాల్లో భాగంగా నవరాత్రులు పూజలు అందుకున్నగణనాథున్ని ఈ నెల 17వ తేదీన నిమజ్జనం చేసేందుకు ముహూర్తంగా నిర్ణయించిన విషయం తెలిసిందే. అయితే మంగళవారం కావడంతో మంటప నిర్వాహకులు, భక్తుల నుంచి అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. వాటిని నివృత్తి చేసేందుకు హైదరాబాద్‌లోని ప్రముఖ ఉత్సవ కమిటీలు, ఆగమ శాస్త్ర పండితులను సంప్రదించగా వారు ఎట్టి పరిస్థితుల్లోనూ నవరాత్రులు పూజలు అందుకున్న గణనాథుడికి అనంతపద్మనాభ చతుర్ది ఏ రోజు వసేనత ఆ రోజున వారాలతో సంబంధం లేకుండా ఖచ్చితంగా నిమజ్జనం చేయాల్సిందే అంటూ తేల్చి చెప్పారు. అవసరమైతే సోమవారం రాత్రి పూజా కార్యక్రమాల అనంతరం వినాయక విగ్రహాన్ని కదిపి తెల్లారి యధివిధిగా నిమజ్జనానికి తీసుకెళ్లవచ్చని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.




## బీజేపీ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### - బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్

__కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
భారతీయ జనతాపార్టీ సభ్యత్వ సన్నాహక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ అన్నారు. మంగళవారం



జిల్లా బీజేపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాటా డుతూ... ఈ నెల 11వతేదీన మెదక్ ఎంపీ రఘునందన్‌రావు రానున్న సందర్భంగా జిల్లాలో ఉన్న రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు వివిధ మోర్చా అధ్యక్షుడు, నాయకుడు ఐదు నియోజకవర్గ కన్వీనర్లు 30 మండలాలకు చెందిన అధ్యక్షుడు మండల కార్యవర్గ నాయకులు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. పాతడిపో సెంటర్ నుంచి కొత్తగూడెం క్లబ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ పొనిశెట్టి వెంకటేశ్వర్లు, కో కన్వీనర్లు తాటి పాముల ఐలయ్య, బైరి నిర్మలదేవి, మండల అధ్యక్షుడు గొడుగు శ్రీధర్ యాదవ్, భూక్యా రాజేష్ నాయక్, మాలోత్ గాంధీ, పాల్వంచ మండల అధ్యక్షుడు క్రాంతి పాల్గొన్నారు.

## మిడ్డేమిల్స్ కార్మికులకు రూ.10 వేల వేతనం హామీని అమలు చేయాలి

__కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
కాంగ్రెస్ తమ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన రూ.10 వేల వేతన హామీని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐటీయూసీ అనుబంధ



మిడ్డేమిల్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు. ధర్నాలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... ఎన్నికలు పూర్తి అయి అధికారం చేపట్టి తొమ్మిది నెలలు గడుస్తున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం మద్యాహ్న భోజన కార్మికులకు మేనిఫెస్టోలో పేర్కొన్న రూ.10 వేల గౌరవ వేతనం అమలు చేయడం లేదని, వెంటనే వారికి చెప్పిన విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్, సత్తెనపల్లి విజయలక్ష్మీ, పుష్ప, మంగ ప్రభావతిలు పాల్గొన్నారు.

## గణేష్ మంటపంలో ఘనంగా దీపోత్సవం

__చుంచుపల్లి, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:__
గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజుకొక పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. చుంచుపల్లి పాత పోలీస్ స్టేషన్ పక్కన బొమ్మిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపంలో 18 అడుగుల



పగిడి వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈసందర్భంగా ఆలయంలో ఘనంగా దీపోత్సవం నిర్వహించారు. శివుడి ఆకారంలో దీపాలను వెలిగించి పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి రమాకాంత్, తిరుపతి, సాయి, కన్నీ, సాయి, నాగరాజు, బాబు, విఘ్నేష్, కిషోర్, బాలు, చరణ్‌లు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మధిరరూరల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):
భూమి కోసం, భుక్తి కోసం, ఆత్మగౌరవం కోసం వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం



రజకసంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల బుజ్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, రూరల్ ఎస్ఐ లక్ష్మీభార్గవి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పాత్ర మరువలేనిదని కొనియాడారు. చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు, తూమాటి నవీన్‌రెడ్డి, రజకసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల సత్యం, మల్లెల ఆదిలక్ష్మీ, బండి వెంకటేశ్వరరావు, కాళేశ్వరరావు, దేవరకొండ లక్ష్మణ్‌రావు పాల్గొన్నారు.

## విద్యుత్ లైన్లపై వేలాడుతున్న చెట్టు కొమ్మల నరికివేత


మధిరరూరల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):
మధిర మండలం ఆత్కూరు గ్రామంలో విద్యుత్ లైన్లపై వేలాడుతున్న చెట్టు కొమ్మలను ఎస్సీకాలనీ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం



నరికివేశారు. గత కొంతకాలంగా విద్యుత్ తీగెలపై చెట్టు కొమ్మలు తగులు తుండటంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని యూత్ సభ్యులు తెలిపారు. అందువల్లనే కొమ్మలను నరికివేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, సీఎస్ఐ చర్చి పాస్టర్ సర్గన్‌కుమార్, పెరుమాళ్లపల్లి విద్యా సాగర్, శ్రీకాంత్, వినయ్‌కుమార్, నల్లపు కవిరాజు, సుఖభోగి రవీందర్, బెజ్జం వంశీ, నల్లపు భాస్కరరావు, నల్లపు ప్రేమ్‌కుమార్, ఆదాం, పుల్లయ్య, బర్ల కిరణ్, నల్లపు కార్తీక్ పాల్గొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాల పంపిణీ

మధిరరూరల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):
మండలంలోని పలు గ్రామాల్లోని వరద బాధితులకు నిత్యావసర సరుకులను మంగళవారం పంపిణీ చేశారు.మండలంలోని రొంపిమళ్ల గ్రామంలో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ సీడీపీవో బాలత్రిపురసుందరి, కార్యదర్శి సువర్ణరాజు, కాంగ్రెస్ నాయకుడు గొల్లమందల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొండలగోపవరం గ్రామ మాజీ సర్పంచ్ పింగళి శిరీష రామిరెడ్డి దంపతులు వరద బాధితులకు రూ.500చొప్పున ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో చేబ్రోలు యాలాద్రి, కాశిబోయిన మాధవరావు, మచ్చా గోపి, శ్రీను, చిప్పగిరి ప్రసాద్ పాల్గొన్నారు.



## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మధిరరూరల్, సెప్టెంబరు 10, (ప్రభాతవార్త):
ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని దెందుకూరు పీహెచ్‌సీ



వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. మంగళవారం, మధిర పట్టణంతోపాటు గ్రామాల్లో పారా మెడికల్ సిబ్బంది ఇంటింటికి తిరుగుతూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. మధిర ఎస్సీకాలనీలో పల్లెదవాఖానా వైద్యురాలు డాక్టర్ జాహ్నవి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య, పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## వినాయక ఊరేగింపులో డిజెలు అనుమతు లేవు

### బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు

బోనకల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)



మండలంలోని గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద చవితి ఉత్సవాల ముగింపు ఊరేగింపుల్లో డిజెలకు ఎటువంటి అనుమతి లేవని బోనకల్ ఎస్ఐ కడగండ్ల మధుబాబు తెలిపారు. ఎవరైనా ఊరేగింపుల సమయంలో డిజెలు పెట్టినా, డిజె సెట్లను, బాక్స్‌లను సీజ్ చేసి డిజె నిర్వాహకులు, కమిటీ వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలిపారు. దీనిని ఎవరైనా అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. మండలంలోని ప్రజలు గమనించి పోలీసు వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## ఆర్థిక సాయం

బోనకల్, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)
మండలంలోని చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన పెరబత్తిని సంజీవరావు



అనారోగ్యంతో చనిపోయారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ గ్రామ నాయకులు చంద్ర శ్రీనివాసరావు రూ. వేల ఆర్థిక సాయం మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రాటకొండ రమేష్‌బాబు, కొప్పుల పెద్దకాంతయ్య, కాపా రామకృష్ణ, కటారి నాగేశ్వరరావు, యడవల్లి మల్లిఖార్జునరావు, పెరబత్తిని గురవయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు పిల్లి రాహుల్, తొర్లపాటి తమ్మి, తొర్లపాటిఅశోక్, తొర్లపాటి మోషా, మెట్టెల నర్సింహారావు, బుంగ నర్సింహారావు, తెలగపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి దేవస్థానంలో పలువురు సిబ్బందికి స్థానచలనం

భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :
భద్రాచలంలో శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలోని వివిధ శాఖలో పనిచేస్తున్న పలువురు సిబ్బందికి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి స్థానచలనం కల్పించారు. ఇందుకు సంబంధించిన వివరాలను మంగళవారం విడుదల చేశారు. లడ్డూలు పంపిణీ చేసే కౌంటర్ ఇంచార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న బీ.కే.వీ.వీ.ఎస్.శ్రీనివాసరావును క్యాషియర్‌గా నియమించగా, లడ్డూ పంపిణీ కౌంటర్ రిలీవర్‌గా ఉన్న కే.సతీష్‌ను లడ్డూ పంపిణీ చేసే కౌంటర్ ఇంచార్జ్‌గా, కార్యాలయం విధులు నిర్వర్తించే ఎం.నరసింహారావును లడ్డూ పంపిణీ కౌంటర్ రిలీవర్ బాధ్యతలను కేటాయించారు. అదేవిధంగా ప్రొవిజన్ స్టోర్స్ బాధ్యతలు చూస్తున్న కే.వెంకటేశ్వరరావును అకౌంటెంట్‌గా, టీ.రాకేష్‌కు ప్రొవిజన్ స్టోర్స్ బాధ్యతలను అప్పజెప్పారు.




## ఓటిపి చెప్తేనే గ్యాస్ డెలివరీ

మధిర సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త :
హెచ్. పీ గ్యాస్ వినియోగదారులు వారి బుక్ చెసుకున్న సిలిండర్ ను డెలివరీ చేయాలంటే కంపెనీ ద్వారావచ్చిన ఓటిపి ని చెప్తేనే చేయడం జరుగుతుందని మధిర హెచ్. పి గ్యాస్ డీలర్ దోనెపాటి కళ్యాణి తెలిపారు. హిందుస్తాన్ పెట్రోలియం సంస్థ ఉత్తర్వుల ప్రకారం ప్రతి ఒక్క గ్యాస్ వినియోగదారుడు తప్పనిసరిగా గ్యాస్ బుకింగ్ చేసుకోవాలని వారు బుకింగ్ చేసిన తర్వాత 4 అంకెల ఓటీపీ వస్తుందని ఆ ఓటిపిని మీకు గ్యాస్ డెలివరీ ఇవ్వడానికి వచ్చే డెలివరీ బాయ్‌కి చెప్పాల్సి ఉంటుందని కళ్యాణి తెలిపారు.

## సిపిఎం మున్సిపల్ కార్యాలయం ఎదుట చెత్తతో నిరసన

- మున్సిపాలిటీలో బురదతో చెత్తగా మారిన వైనం
- నాయకులపై కమీషనర్ దురుసు ప్రవర్తన
- సీఐ చొరవతో శాంతించిన సీపీఎం నాయకులు

మధిర సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త :
మధిర పట్టణం బురద మయంగా చెత్త చెదారంతో ప్రతి వీధీ అపరిశుభ్రతతో నిండిపోయిందని, డిప్యూటీ సీఎం చెప్పిన కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం పై సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట నాయకులు చెత్తతో నిరసనకు దిగారు. సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నరసింహారావు నేతృత్వంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి పలువురు కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు మద్దతు పలకడం, నిరసనలో భాగంగా నాయకులు కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజనాలు చేయడం జరగగా, నిరసనను ఉధృతం చేసే దిశగా శ్రేణులను కార్యాలయానికి రప్పించేందుకు సిపిఎం నాయకులు సన్నద్ధమయ్యారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మధిర పట్టణంలో పలు ప్రాంతాల్లో గత కొంతకాలంగా చెత్త అంతా ఎక్కడపడితే అక్కడ కుప్పలుగా పేరుకుని పోయింది. ముఖ్యంగా దళితులు పేదలు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో పారిశుధ్యం పడకేసిందన్నారు. చెత్త సేకరించే వాహనాలన్నీ మధిర మున్సిపాలిటీలో కూరగాయల మార్కెట్‌నందు పడకేశాయన్నారు. మున్సిపల్ వర్కర్లంతా ప్రజాప్రతినిధులు అధికారుల సేవలో ఉంటూ వారి విధులను నిర్వహించకుడా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. మధిర రైల్వేస్టేషన్ కు వెళ్లే దారి చాలా అధ్వానంగా మారిందని ఆ దారి గుండా వెళ్లే మహిళలు, వృద్ధులు, వాహనదారులు నిత్యం బురదలో పడుతూలేస్తున్న మున్సిపల్ అధికారులకు కనీసం కనిపించడం లేదంటూ ఈ సమస్యలపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేసినప్పటికీ కమీషనర్ ఒంటెద్దు పోకడలతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. దళిత వాడలకు చెందిన 22వ వార్డులో నీళ్ల నిలబడి ఉన్న పారిశుద్ధ్య కార్యక్రమాలు డ్రైనేజీలు శుభ్రం చేయడం తీవ్రమైన జాప్యం వహిస్తున్నారు.ప్రజల ఆరోగ్యాలపై ప్రభావం చూపే పారిశుద్ధ్యంపై నిర్లక్ష్యన్ని సహించేది లేదని సమస్యలు పరిష్కరించే వరకుఈ నిరసనను కొనసాగిస్తామంటూ వాళ్ళు భీష్మించుకొని కూర్చున్నారు. దీంతో ఆగ్రహానికి గురైన కమీషనర్ షఫీ ఉల్లా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులపై వాగ్వాదానికి కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. దీంతో సమస్యను పరిష్కరించే క్రమంలో మధిర సీఐ మధు నాయకుల వద్దకు వచ్చి పరిస్థితి పై సమీక్షించి కమిషనర్‌తో చర్చించి వార్డులో నెలకొన్న సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామని ఇప్పటికే సిబ్బందిని నియమించి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇవ్వడంతో పార్టీ నాయకులు నిరసన విరమించారు. సిపిఎం జిల్లా నాయకులు శీలం నరసింహారావు, ఆపునేను రామనరసయ్య, పడకండి మురళి, మంద సైదులు, ప్రభాకర్, రాధాకృష్ణతో పాటు పలువురు ఉన్నారు.



# నేడు, రేపు జిల్లాలో కేంద్ర బృందం పర్యటన

## వరద బాధితుల కష్టాల కడగండ్లను పూడుస్తుందా

## ఆవేదన,ఆక్రందనను వెల్లబుచ్చేందుకు సిద్దమైన వరద బాధితులు

**ఖమ్మం బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
తుఫాన్ భీభత్సం వల్ల జిల్లాలో కురిసిన భారీ వర్షాలు వరదలపై జరిగిన నష్టం అంచనా వేసేందుకు కేంద్రం బృందం నేడు జిల్లాకు రానుంది. జిల్లాలో రెండు రోజుల పాటు పర్యటించనుంది. బుధ, గురువారాల్లో వరద పీడత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించనున్నారు.ఈ బృందం కేంద్ర ప్రభుత్వానికి పంపే నివేదికపైనే వరద బాధితుల కష్టాలు కన్నీళ్లు, కడగండ్లు కొంతమేరకు అయినా నేరవేరే అవకాశం ఉంది. ఇప్పటికే వరద నష్టంపై రాష్ట్ర ప్రభుత్వం క్షేత్ర స్థాయిలో పర్యటించి జిల్లాలో వరద నష్టం రూ.339.46కోట్లుగా తేల్చింది. అలాగే 15200 ఇండ్లు కోల్పోయినట్లు నిర్ధారించింది. గత 11రోజులుగా ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల పూర్తి స్థాయిలో నష్టం అంచనాను తయారుచేయలేకపోయారు. ఈ నష్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలుస్తోంది. ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తదితరులు కేంద్ర బృందం త్వరలో రానున్నదని జిల్లాలో జరిగిన నష్టాన్ని అంచనా వేసి కేంద్రానికి సమర్పిస్తుందని ఈ వరద నష్టం వివరణ కొరకు జిల్లా కేంద్ర బృందంలో వ్యవసాయ శాఖ మంత్రి, విపత్తుల నిర్వహణ శాఖ అధికారులు, వివిధ శాఖలకు సంబంధించిన సైంటిస్టులు, శాస్త్రవేత్తలు జిల్లాకు వస్తున్నారు. ప్రధానంగా మొదట జిల్లాలోని పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం,



నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాలల్లో పర్యటించి అటు తర్వాత మున్నేరు బాధితులను కలుసుకొనే అవకాశం ఉంది. ఆగస్టు 31 శనివారం అర్ధరాత్రి కుండపోతగా కురిసిన వర్షం జిల్లాను అతలాకుతలం చేసింది. మున్నేరు ఇప్పటి వరకు 40ఏళ్ల క్రితం 33 అడుగుల వరకు మాత్రమే ప్రవహించేది.అలాంటిది ఈ సారి 36 అడుగుల వరకు పొంగి ప్రవహిస్తుండటంతో ఖమ్మం నగరంలోని ప్రధాన ప్రాంతాలు వరద తాకిడికి అనవాళ్లు కోల్పోయాయి. ఇండ్లు నీట మునిగిపోయి, వస్తువులన్నీ తడిసిపోయి వరదకు ఇండ్లు కొట్టుకుపోగా ప్రజలు బీకునులై వరద దేవుడా అంటూ రోడ్లపై అహకారాలు చేస్తూ పరుగులు పెట్టారు. ఒంటిమీద బట్టలు తప్ప ఏమి మిగలకపోవడంతో ప్రజలు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. కేంద్ర బృందం క్షేత్ర స్థాయిలో పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఇవ్వగలిగితే జిల్లా ముంపు బాధితులకు కొంత మేరకు న్యాయం జరిగే అవకాశం ఉంది. ఈ వరదకు ప్రధానంగా పాలేరు, మున్నేరు, ఆకేరు పొంగి ప్రవహించాయి. చెరువులు,కుంటలు, వాగులు వరదల వల్ల తెగిపోవడంతో మున్నేరులో వరద ఉధృతి భారీగా పెరిగింది. జిల్లాలో వరద భీభత్సానికి ఆరుగురు మృత్యువాత పడ్డారు. జిల్లాలో కురిసిన వర్షాల వల్ల 17,800 ఇండ్లు కొంత మేర దెబ్బతినగా అందులో 17,955 పూర్తిగా నష్టం జరిగినట్లు అధికారులు అంచనా వచ్చారు. దెబ్బతిన్న వాటిలో ఖమ్మం పట్టణంలోని మున్నేరు నది పరివాహక ప్రాంతంలోనే 12047 ఇండ్లు ఉన్నట్లు తేల్చారు. గత 11 రోజులుగా మొదలైన వర్షం సోమవారం వరకు నిరవధికంగా కురవడంతో నిరాశ్రయులైన వారు ఇండ్లలోని సామాన్లు కూడా బయటకు తెచ్చుకోలేకపోయారు. పాలేరు రిజర్వాయర్ పొంగడంతో తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలాలు దెబ్బతిన్నాయి. అలాగే మున్నేరు ప్రవాహం వల్ల ఖమ్మం రూరల్, ఖమ్మం అర్బన్, ఖమ్మం పట్టణం పలు ప్రాంతాలు వరద ప్రవహానికి గురయ్యాయి. వైరా చెరువు పొంగడంతో వైరా, కట్టలేరు పొంగి ప్రవహిస్తుండంతో మధిర ప్రాంతంలోని పలు ప్రాంతాల్లో వరద భీభత్సం సృష్టించింది. అలాగే 79,914ఎకరాలు పత్తి, వరి, మొక్కజొన్న తదితర పంటలు కొట్టుకు పోయాయి. ఇందులో అత్యధికంగా వరి 41,450 ఎకరాలు, పత్తి 31,119 ఎకరాలు అలాగే పలు ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. మొత్తం రూ.111.87 కోట్లు పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. అలాగే కోళ్లు,గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు, పందులు 52648 మేర వరదల్లో కొట్టుకుపోయాయని వాటి నష్టం రూ.1.16కోట్లు ఉంటుందని తేల్చారు.

మత్స్యశాఖకు రూ.4.30కోట్ల మేర నష్టం వాటిల్లింది.

**- ధ్వంసమైన రహదారులు -**

భారీ వర్షాల వల్ల జిల్లాలో 76కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయి. కొన్ని చోట్ల పూర్తిగా కొట్టుకుపోగా మరికొన్ని చోట్ల ఆనవాళ్లు లేకుండా పోయాయి. రూ.180.37 కోట్ల నష్టం జరిగి ఉంటుందని అధికారులు తేల్చారు. అలాగే నీటిపారుదల శాఖ పరిధిలోని 45 చెరువులకు గండ్లు పడ్డాయి. వాటి నష్టం రూ.60కోట్ల మేర ఉండవచ్చని తెలుస్తోంది.

**- నేలకూలిన విద్యుత్ స్తంభాలు -**

వరద తాకిడికి విద్యుత్ స్థంబాలు కూలిపోయాయి. తీగలు, నేలపైనే నీళ్లలో తేలియాడుతున్నాయి. 4500 స్థంబాలు కూలిపోగా , 570 ట్రాన్స ఫర్లు దెబ్బతిన్నట్లు అంచనా వేశారు. విద్యుత్‌శాఖకు రూ.14.50కోట్ల నష్టం జరిగినట్లు తేల్చారు. అలాగే 78 పాఠశాలలు దెబ్బతిన్నాయి. భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టాన్ని కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించి జరిగిన నష్టాన్ని పూర్తి స్థాయిలో అంచనా వేసి కేంద్ర ప్రభుత్వానికి అందజేయగలిగితే వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం సహాయంతో పాటు కేంద్ర సహాయం అందే అవకాశం ఉంది. దీంతో వరద బాధితులు కళ్లలో ఒత్తులు వేసుకొని కేంద్ర బృందం నివేదిక కొరకు ఎదురుచూస్తున్నారు.నేడు జిల్లాలో పర్యటించనున్న కేంద్ర బృందం వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొనున్నారు.

**- కలెక్టర్ పవర్ ప్రజెంటేషన్-**

పర్యటన అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్‌లో పంట నష్టం, ఆస్తినష్టం, ప్రాణనష్టం తదితర అంశాలపై కేంద్ర బృందానికి జిల్లా కలెక్టర్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుపనున్నారు.అలాగే జిల్లాలో జరిగిన నష్టంపై నివేదికను కూడా తయారు చేసే పనిలో అధికార యంత్రాంగం నిమగ్నమై ఉంది.

# ఐస్ ఫ్యాక్టరీ కూల్చేశారు.. మిగతా కబ్జాలు వదిలేశారు

## కొనసాగుతున్న కాలువల పూడిక తీత పనులు

**ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**
ఖమ్మం కవిరాజ్‌నగర్ ప్రాంతంలోని నాగార్జున ఫంక్షన్‌హాల్ వద్ద ఉన్న ఐస్ ఫ్యాక్టరీని కూల్చి వేశారు. వరదల దాటికి జనం అల్లాడిపోతుంటే కబ్జాకోరులు అణువణువునా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. గత దశాబ్దకాలంగా బల్లేపల్లి నుంచి లకారం చెరువుకు వెళ్లే వాగుపై ఇరువైపులా వాగు కుచించుకుపోయి కబ్జాల కొరల్లో మాయమైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెద్ద ఎత్తున వరద వచ్చి కవిరాజ్‌నగర్‌లోని 16 వీధులకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. దాదాపు 5వేల గృహాలు నీట మునిగాయి. వాగును కబ్జా చేసి నాగార్జున ఫంక్షన్‌హాల్ వద్ద ఐస్ ఫ్యాక్టరీ నిర్మించారు. దానిని మంగళవారం యంత్రాల సహాయంతో కూల్చివేశారు.

**వాగులో పూడిక తీతలకే పరిమితం**

లకారం చెరువు వాగు నానాటికి కబ్జాల పర్వంలో కుచించుకుపోగా అక్రమ నిర్మాణాలను తొలగించాల్సిన జిల్లా అధికారులు కేవలం తూటికాడలు, పిచ్చి మొక్కలు, చెత్త చెదారాన్ని



తొలగించి వాగులో ఉన్న పూడికను తీస్తున్నారు. వాగు ఇరువైపులా ఉన్న అంచులను జెసిబి, టాటా ఇటాచీల సహాయంతో శుభ్రం చేస్తున్నారు. కానీ ఇది నామమాత్రపు పనులే శాశ్వత ప్రాతిపదికన పకడ్బందీగా కబ్జాలను తొలగిస్తూ 106 అడుగుల వెడల్పు గల్గిన వాగును ఎగువ నుంచి దిగువ వరకు అదే వెడల్పుతో చేయడం లేదు. అంచులు తొలగిస్తూ చెత్తను తొలగిస్తూ శుభ్రపరుస్తున్నారే తప్ప హైడ్రా తరహాలో పనులు జరగడం లేదు. కంటి తుడుపు చర్యగా పనులను నిర్వహిస్తూ మమ అనిపిస్తున్నారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఖమ్మం జిల్లాలో కబ్జాల మయం ఆయన వాగులను వంకలను, తిరిగి స్వాదీనం పర్చుకోలేక యథాస్థానంలో ఉంచలేక రాజకీయ ఒత్తిళ్లకు భయపడి అధికార యంత్రాంగం కూడా ఏమి చేయలేని నిస్సాహాయ స్థితిలో కాలాన్ని వెళ్లతీస్తున్నారు.

ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మేల్కొని మరో విపత్తు రాకముందే ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని వారిని సురక్షితంగా కాపాడి వారి ఆస్తులకు రక్షణగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ రోజు జనంను వరదల్లో ముంచితే రేపటి ఎన్నికల్లో రాజకీయ నాయకులను జనం ముంచుతారు అన్న అంశాన్ని గుర్తించుకుంటే మంచిది.

# రామకృష్ణమఠం హైదరాబాద్ వారిచే వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ

**ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**



ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు ఖమ్మం గురుదక్షిణ క్యాంపస్‌లోని వివేకానంద ఇన్స్టాప్ హ్యూమన్ ఎక్సలెన్స్‌లో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంల జరిగింది. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ రామకృష్ణ మఠం బాధ్యులు శ్రీ పూజనానంద స్వామిజీ పాల్గొని వితరణ కిట్లు అందజేశారు. మున్నేరు పరివాహక ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో నష్టం జరిగిన 500 మంది బాధితులకు 25కేజిల బియ్యం, కందిపప్పు, నూనె,సబ్బులు, సర్ఫ్,కారం, పసుపు,బ్లాంకెట్స్ బకెట్ అండ్ మగ్గు కూడిన కిట్లను ఇవ్వడం జరిగింది. స్వామీజీ మాట్లాడుతూ ఖమ్మంలో జరినటువంటి ఈ విపత్తు చాలా బాధాకరమని చాలామంది నిరాశ్రయులయ్యారని వారికి సహాయార్ధం నిత్యావసర వస్తువులు సంబంధించిన కిట్టు ఇచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మం వివేకానంద ఇన్సిట్యూట్‌ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ డైరెక్టర్ శ్రీ వాసుదేవరావు మాట్లాడుతూ ఖమ్మంలో ఇంతకు ముందు చూడని వరదలు రావడం దాని వల్ల చాలా మంది ఇబ్బందిపడటం జరిగింది. వారు చాలా త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తమ ఇన్సిట్యూట్ ద్వారా రకరకాల శిక్షణ తరగతులను తెలుపుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో సంస్థ బాధ్యులు కేశవలాల్ పటేల్, బోనాల రామకృష్ణ, చంద్ర శేఖర్, సీతారాంబాబు, జయంతి పటేల్, రాముడు, అశోక్, సుధా కర్, భద్రం, చారి,నాగేశ్వరరావు, స్నేహ,కళ్యాణి, లలిత వాలంటీర్స్ పాల్గొన్నారు.

# సరళీకరణ విధానాలను వ్యతిరేకంగా పోరాడడమే ఐలమ్మకు నిజమైన నివాళి

**ఈనెల 10నుండి 17వరకు తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవాలు జరపాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతి సభ సిపిఎం జిల్లా కమిటి ఆధ్వర్యంలో నగరంలోని సుందరయ్యభవన్‌లో మంగళవారంపార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగింది. ముందుగా ఐలమ్మచిత్రపటానికి సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావుపూలమాలలువేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తికోసం జరిగిన చారిత్రక ఉద్యమంలో 4వేల మంది అసువులు బాశారని 10లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని తెలిపారు. దున్నేవానికి భూమి అనే నినాదం ప్రారంభమైందని, ప్రభుత్వాలు చట్టం చేశాయని, కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా భూమి హక్కులు సాధించుకున్నారని తెలిపారు. కమ్యూనిస్టుల పోరాట ఫలితగా సెప్టెంబర్ 10 నుండి 17 వరకు వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్స వాలు నిర్వహించాలని కోరారు. చిట్యాల ఐలమ్మ స్ఫూర్తితో ప్రజా వ్యతిరేక విధానలకు వ్యతిరేకంగా పోరాటాలు చేయడమే ఆమెకు నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుగ్గవీటి సరళ, వై.విక్రమ్, జిల్లా కమిటి సభ్యులు బండి పద్మ, పారుపల్లి ఝాన్సీ, పిన్నింటి రమ్య, యర్రా శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఆర్.ప్రకాష్, నాయకులు బోడపట్ల సుదర్శన్, ఎస్‌కెవిఎ మీరా, నర్రా రమేష్, కత్తుల అమరావతి, మెరుగు రమణ, బాగం అజిత, బేగం, బిబి, పగడాల నాగేశ్వరరావు, మల్లిఖార్జున్‌రెడ్డి, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాథపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్

## వరద బాధితులకు తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.10లక్షలు సహాయం

**తానా మాజీ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి ప్రకటన**

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మంలో మున్నేరు వరదల కారణంగా దెబ్బతిన్న వరద బాధితులకు రాష్ట్ర శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వరద బాధితులను ఆదుకోవాలని ప్రకటనకు స్పందించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇరువెండి గ్రామానికి చెందిన తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ తరపున గ్రూప్ 10లక్షలు అందజేయనున్నట్లు తానా మాజీ అధ్యక్షుడు ఎన్నారై తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు జయశేఖర్ తాళ్లూరి రాజశేఖర్ తాళ్లూరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిధుల ద్వారా వరద ప్రాంతాల్లో పుస్తకాలు కోల్పోయిన పిల్లలకు బ్యాగులు పుస్తకాలతో పాటు వరదలో నష్టపోయిన ప్రభుత్వ పాఠశాలకు అవసరమైన సహాయక కార్యక్రమాలు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. అవసరమైతే బాధితులకు తమట్రస్ట్ తరపున మరింత సహాయం అందించడం జరుగుతుందని ఖమ్మం ఎన్నారై ఫౌండేషన్ ద్వారా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తామని జయశేఖర్ తాళ్లూరి తెలిపారు.



# కళారూపాల ద్వారా హెచ్ఐవి నివారణపై అవగాహన

ఖమ్మం కల్చరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో నగరంలోని ఎన్‌టిఆర్ సర్కిల్, బైపాస్ రోడ్డు దగ్గర లేబర్ అడ్డాలో పోలూరి రాము కళా బృందం వారు పల్లె సుద్దుల కళారూపాల ద్వారా హెచ్ఐవి ఎలా వస్తుంది రాకుండా తీసుకోవాల్సి న జాగ్రత్తలు కండోమ్స్ యొక్క విశిష్టత సుఖ వ్యాదులు లక్షణాలు ఏఆర్టి మందుల యొక్క ప్రాదాన్యత 1097 టోల్ ఫ్రీ నెంబర్ యొక్క ప్రాముఖ్యత మొదలగు అంశాలు పల్లె సుద్దుల కళారూపం వీధినాటికల ద్వారా జానపద గేయాల ద్వారా కార్మికులందరికి చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జనవాణి స్వచ్ఛంద సంస్థ మేనేజర్ సుందర్, ఎస్‌కె రుబీనా, సుధాకర్, దిల్షాద్,సమీరా పాల్గొని హెచ్ఐవి పరీక్షల్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాకారులు పోలూరి రాము, కొచ్చర్ల గురవయ్య, గుంటి గురవయ్య, ఊట్కూరు రాంబాబు, కాలంగి లలిత మొదలగు కళాకారులు పాల్గొన్నారు.

# 141కోట్ల మందికి సేవ చేసేదే బిజేపి



**తుఫాన్ బాధితులకు ఆదుకోవడం అభినందనీయం**

**బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి**



ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

దేశంలోని 141కోట్ల మందికి సేవ చేసేదే బిజేపి పార్టీ అని ప్రజల అభిమానాన్ని చాటుకున్న బిజేపి పార్టీ మరింత ముందుకు సాగేందుకు దేశ వ్యాప్తంగా బిజేపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. ఖమ్మంలోని శ్రీశ్రీశ్రీ హోటల్‌లో మంగళవారం బిజేపి పార్టీ జిల్లా అద్యక్షులు గల్లా సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చింతల రామచంద్రారెడ్డి పాల్గొని ప్రసంగించారు. 40కోట్ల మందిని కోవిడ్ సమయంలో ఆదుకున్నామని 2014లో 11కోట్ల మందికి సభ్యత్వం ఇవ్వడం జరిగిందన్నారు. 2019లో 18వందల కోట్ల మంది ఓట్లు వేయడంతో 333 సీట్లు సాధించామన్నారు. బిజేపి పార్టీని ప్రజలు నమ్ముతున్నారని 81కోట్ల మందికి 5కేజిల బియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. ఇతర దేశాలకు కోవిడ్ సమయంలో వ్యాక్సిన్‌ను సప్లయి పంపించడం జరిగిందని బిఆర్‌ఎస్, కాంగ్రెస్ లీడర్లు ఎవరైనా బయటకొచ్చి సేవ ప్రజలకు సేవ చేసిన దాఖలాలు లేవన్నారు. బిజేపి పార్టీ సేవ చేయడానికి పుట్టిందన్నారు. ఖమ్మంలో లక్ష 18వేల ఓట్లు నమోదయ్యాయంటే మాటలు కాదన్నారు. అధికారం లేకపోయినా, అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజల మన్ననలను పొందుతున్న పార్టీ బిజేపి అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి నేతలు సన్నే ఉదయ్ ప్రతాప్, వివి రమేష్, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, గెంటల విద్యాసాగర్, అల్లిక అంజయ్య, నంబూరి రామలింగేశ్వరరావు, ఉప్పల శారద, మందా సరస్వతి, దొడ్డా అరుణ, అనిత, చెక్కలపల్లి నరేందర్, నున్నా రవికుమార్, శ్యామ్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు సత్వరం నష్టపరిహారం చెల్లించాలి

**భీమా కంపెనీలకు న్యాయమూర్తి ఆదేశం**

ఖమ్మం లీగల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:




జాతీయ లోక్ అదాలత్ ద్వారా రోడ్డు ప్రమాద నష్టపరిహార కేసులను ఎక్కువ సంఖ్యలో పరిష్కరించి బాధితులకు సత్వర నష్ట పరిహారం అందించాల్సిన అవసరం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. మంగళవారం సాయంత్రం న్యాయమూర్తి భీమా కంపెనీ అధికారులు న్యాయవాదులు మెజిస్ట్రేట్‌లు పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మరణం సంభవించిన కేసులలో నష్టపరిహారం లెక్కించటం సులువైన విషయమని కాబట్టి ఇటువంటి కేసులను సత్వరం పరిష్కరించాలని బీమా కంపెనీలను ఆదేశించారు. ఇటువంటి కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించేటప్పుడు మరణించిన వ్యక్తి తాలుకా భవిష్యత్ ఆదాయాన్ని కూడా పరిగణలోనికి తీసుకోవాలని అన్నారు. ఇటువంటి కేసులలో సుప్రీంకోర్టు ఇదివరకే స్పష్టమైన తీర్పులు ఇచ్చాయని దీనిని అన్ని బీమా కంపెనీలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. బీమా కేసులను లోక్ అదాల ద్వారా రాజీ చేసుకున్నట్లయితే బీమా కంపెనీకి వడ్డీ మొత్తం ఆదా అవుతుందని అదే విధంగా కక్షిదారులకు వెంటనే డబ్బులు వస్తాయని కాబట్టి ఇరుపక్షాలకు లాభదాయకమైన లోక్ అదాలను వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. అనంతరం న్యాయమూర్తి మెజిస్ట్రేట్లతో మాట్లాడుతూ కేసులను రాజీ మార్గంలో పరిష్కరించినట్లయితే సంబంధిత గృహహింస, జీవన భృతి కేసులు కూడా పరిష్కారమయ్యే అవకాశం ఉంటుందని ఇటువంటి వాటిపై దృష్టి సారించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్, జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖరరావు బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు నేరెళ్ల శ్రీనివాసరావు, మెజిస్ట్రేట్ లో కె.దీప, బి.రజిని, వై.బిందుప్రియ, వి.మాధవి, ఆర్.శాంతి. లత, ప్రాసిక్యూషన్ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణమోహన్, రెండవ శ్రేణి మెజిస్ట్రేట్ సలీం, బీమా కంపెనీ అధికారులు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు మెరుగైన వైద్యసేవలు

**- మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించిన ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :* పినపాక ఏజెన్సీలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిని సందర్శించి పరిశీలించారు. ఆస్పత్రిలోని అన్ని విభాగాల్లో పర్యటించి



రోగులకు అందుతున్న వైద్యసేవలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆస్పత్రిలో డాక్టర్లకు, సిబ్బందికి అవసరమైన సదుపాయాలు అందజేయడానికి రాష్ట్రప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూడాల్సిన బాధ్యత ఆస్పత్రి సిబ్బందిపై ఉందన్నారు. ఏజెన్సీలో విషజ్వరాలు ప్రభలుతున్నాయని, అందరికి సరైన వైద్యం అందజేయాలని అన్నారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీల్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు కూచిపూడి బాబు, జి.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరునికి ఎమ్మెల్యే పాయం ప్రత్యేక పూజలు

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :*



మణుగూరు మండలంలోని పీవీకాలనీ సూపర్‌బజార్ ఏరియా, అంబేద్కర్ సెంటర్ నందు వినాయక మండపాలను మంగళవారం పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దర్శించుకొని విఘ్నేశ్వరున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవకమిటీల నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కారించాలి

**- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :*



మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం ఆస్పత్రి ఆవరణలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే 4నెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని, వర్కర్ల పీఎఫ్ కటింగ్‌లో స్పష్టత లేదన్నారు. కాంట్రాక్టర్ వర్కర్ల సమస్యలను పట్టించుకోవడంలేదని, వేతనాలు సరిగ్గా ఇవ్వడం లేదన్నారు. అనంతరం ఆస్పత్రి సూపరింటెండెంట్ సునీల్‌కు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.మల్సూర్, రమేష్, సంధ్య, మణి, ఝాన్సీ, ముత్తయ్య, జోష్నా, మీనా తదితరులు పాల్గొన్నారు.

## వరదబాధితులకు నిత్యావసరాలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :* మండలంలో వరదలవలన సర్వం కోల్పోయిన కుటుంబాలవారికి మణుగూరు ఛాంబర్‌ఆఫ్‌కామర్స్ ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్కేటీ గ్రూప్స్ దోసపాటి నాగేశ్వరరావు, సెక్రెటరీ దండా రాధాకృష్ణ, వెచ్చాచంద్రశేఖర్, సతీష్, వెంకటేశ్వరరావు, బాలు, రాజు, వందనపు వాసు, వెంకట్‌రెడ్డి, బేతంచర్ల వెంకటేశ్వర్లు, ముత్తంశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## నిమజ్జనాల్లో ప్రతిఒక్కరు జాగ్రత్తలు పాటించాలి

**- మణుగూరు సీఐ సతీష్‌కుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :*



ఎగువప్రాంతంలో వర్షాలు అధికంగా కురుస్తుండడంతో గోదావరి ఉధృతి పెరుగుతుందని, వినాయక నిమజ్జనాలు చేసే ప్రతిఒక్కరు జాగ్రత్తలు తీసుకోవాలని, అధికారులు సూచించిన ప్రాంతాల్లోనే నిమజ్జనాలు నిర్వహించాలని మణుగూరు సీఐ సతీష్‌కుమార్ అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు పోలీస్‌స్టేషన్ ఆవరణంలో గణపతి ఉత్సవకమిటీల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గణపతి ఉత్సవకమిటీల నిర్వాహకులు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. మండలంలో పెరుగుతున్న గోదావరి నేపథ్యంలో పోలీసు, రెవెన్యూ, పీఆర్ శాఖలవారు ఏర్పాటుచేసిన ప్రాంతాల్లోనే గణేష్ నిమజ్జనాలు చేయాలన్నారు. ఎవరి ఇష్టంవచ్చినట్లు వారు నిమజ్జనాలు చేయవద్దన్నారు. మణుగూరు మండలంలోని కొండాయిగూడెం గ్రామం వద్ద నిమజ్జనానికి క్రేన్, బోట్ ఏర్పాటుచేసినట్లు వాటి సహాయంతో నిమజ్జనాలు నిర్వహించాలన్నారు. ఇప్పటికే గోదావరి రెండవ ప్రమాద హెచ్చరిక జారీ అయ్యిందని, గోదావరిలో ఇష్టానుసారం నిమజ్జనాలు చేయవద్దని అన్నారు. నిమజ్జనానికి ముందు ప్రతిఒక్కరు పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గణపతి ఉత్సవకమిటీల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :*



మణుగూరు పట్టణంలోని చాకలి ఐలమ్మనగర్‌లో వీరనారి ఐలమ్మ వర్థంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రజకసంఘం నాయకులు రాపర్తి శ్రీహరి, కుమ్మరికుంట్ల సుధాకర్, నర్సింహారావు, రమేష్, భిక్షపతి, ప్రసాద్, సైదులు, శ్రీను, నరేష్, సాంబ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :* మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు మంగళవారం కరకగూడెం, మణుగూరు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పీర్నాకి నవీన్, కరకగూడెం మండల నాయకులు ఎర్రా సురేష్, గొగ్గలి రవి తదితరులు పాల్గొన్నారు.



## సింగరేణి అప్రెంటీస్‌షిప్

**- మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 10 :*



సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో వివిధ ట్రేడుల్లో ఐటీఐ అభ్యర్థులకు అప్రెంటీస్‌షిప్ నిర్వహిస్తున్నట్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఈ శిక్షణపట్ల ఆసక్తి, అర్హతగల అభ్యర్థులకు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, టర్నర్, మోటార్ వెహికిల్ మెకానిక్, డ్రాఫ్ట్‌మెన్ ట్రేడుల్లో అప్రెంటీస్‌షిప్ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ నెల 7న జారీ చేసిన నోటిపికేషన్ ప్రకారం నైపుణ్యతా శిక్షణా తరగతులు నిర్వహించాలని నిర్ణయించడమైందని ఆయన తెలిపారు.

## పులుసు బొంత ప్రాజెక్ట్ నిర్మాణంపైఎమ్మెల్యేకు వినతి

*కరకగూడెం,ప్రభాతవార్త:*



భద్రాచలం సబ్ డివిజన్ ఆర్డివో మంగీలాల్ కరక గూడెం మండలంలోని పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణంపై గతంలో గ్రామాలలో పిసా గ్రామ సభలు ఏర్పాటు చేశారు.ఆ సభలో ఆదివాసీ గిరిజనులు అభ్యంతరాలను వెల్లడించారు.అయినా కానీ ఆదివాసీ గిరిజన రైతుల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోకుండా.నష్టపోయిన భూమికి నష్ట పరిహారం చెల్లిస్తామని తెలిపారు.అందుకు పిసాగ్రామ సభను ఆదివాసీ గిరిజన రైతులు వ్యతిరేకించారు.పులుసు బొంత ప్రాజెక్టు నిర్మాణం ఆదివాసీ గిరిజనుల భూములపై కాకుండా పద్మాపురం నుంచి దేవరనాగారం, వీరాపురం అటవీప్రాతం మీదుగా వెళ్లాలని అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు ఇచ్చినా పట్టించుకోవడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై మంగళవారం మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల అద్యక్షులు గొగ్గలి రవి,చందా లక్ష్మినారాయణ,పోలెబోయిన రుక్మారావు,నాలి రామకృష్ణ,గొగ్గలి వెంకటేష్,తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*అశ్వాపురం,సెప్టెంబర్10,ప్రభాతవార్త.*



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్లెలమడుగు పంచాయతీలోని లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇండ్లు వరద తాకిడికి గురయ్యాయి. ఆదివారం సాయంత్రం భారజల కర్మాగార ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కూరపాటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంఘం నాయకులు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించి,బాధిత 17కుటుంబాలను పరామర్శించారు. సంఘం ఉపాధ్యక్షులు రాజేష్,పాధ్య కేశవరావు, సుబ్బారావు, ఆయేషా,శారద,అక్కిన శ్రీనివాసరావు స్థానిక నాయకులు కమటం వీరన్న,దంతాల జగదీష్,మానాది వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**దానధర్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో :** వరదముంపు బాధితులకు దానధర్మ ట్రస్ట్ నిర్వాహకురాలు గంట రాధ చేతులమీదుగా నిత్యావసర వస్తువులు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మరో రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా వుండాలన్నారు.

## లలితాపురం 8వ నంబర్ చెరువులోనే నిమజ్జనం: ఎమ్మెల్యే

**ఇల్లెందు, ప్రభాతవార్త:**

గణేష్ నిమజ్జనానికి సంబందించి భద్రాచలం లాంటి సుదూరప్రాంతాలకు వెళ్లి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా లలితాపురం 8వ నంబర్ చెరువోలే నిమజ్జనం చేయాలని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం



కనకయ్య అన్నారు. ఈ మేరకు మంగళవారం లలితాపురం 8వ నెంబర్ చెరువును అధికారులతో కలిసి పర్యవేక్షించారు. లలితాపురంలో వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లను అధికారులు చేస్తారన్నారు. ఎవ్వరికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చెరువుకు ఇరవైపులా నిమజ్జనం చేసేందుకు అవకాశం ఉందని అన్నారు. ఉత్సవ కమిటీలన్నీ విషయాన్ని గ్రహించి లలితాపురం 8వ నెంబర్ చెరువులోనే నిమజ్జనం చేసేందుకు ఏర్పాట్లు చేసుకవాలని అన్నారు. నిమజ్జనానికి సంబందించి అధికారులు అందుబాటులో ఉంటారని అన్ని మౌళిక ఏర్పాట్లను చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు డీఎస్పీ చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ, విద్యుత్ ఏడిఈ కోటేశ్వర్‌రావు, మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ యాదగిరి, తహసిల్దార్ రవికుమార్, పార్టీ నాయకులు దొడ్డడానియేల్, మడుగు సాంబమూర్తి, మండల రాము, బోళ్ల సూర్యం, చల్ల శ్రీనివాస్‌రావు, పులిగండ్ల మాదవరావు, గండె సదానందం, పింగళి నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శ ప్రాయం: ఎమ్మెల్యే

**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**

చాకలి ఐలమ్మ అందరికీ ఆదర్శప్రాయమని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్థంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పోరాట యోధురాలని, పేదల కోసం అనేక పోరాటాలు చేసిన తెలంగాణ వీరవణిత అని ఆమె సేవలను కొనియాడారు. తెలంగాణలోని పెత్తందారులకు, భూస్వాములకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు చేశారన్నారు. ప్రజల్లో చైతన్యం వచ్చే విధంగా ఆమె అనేక ఉద్యమాలు నిర్వహించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరూ పాటిస్తూ ముందుకు తీసుకుపోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, మడుగు సాంబమూర్తి, మండల రాము, దొడ్డడానియేల్, అక్కిరాజు గణేశ్, సదానందం, సత్తి తదితరులు పాల్గొన్నారు.

## టిజేఎస్ సభ్యత్వ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**గుండాల, ప్రభాతవార్త:**

తెలంగాణలో తెంగాణ జనసమితి పార్టీ బలోపేతానికి నిర్వహిస్తున్న సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టీజేఎస్ మండల నాయకులు శంకర్రావు కోరారు. మంగలవారం గుండాల మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి వంచిన కార్యకర్తలకు సభ్యత్త నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధణలో కీలక భూమిక పోషించిన ప్రొ.కోదండరామ్‌కు అండగా నిలబడి టీజేఎస్ పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయాలని అన్నారు. గడిచిన పదేళ్లుగా టీఆర్ఎస్ పాలన ప్రజా కంటకంగా మారిందని బీసీలు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో 27శాతం రిజర్వేషన్‌లు పొందితే టీఆర్ఎస్ పాలనలో 18శాతంకు తగ్గించారని అన్నారు. దేశంలో బీహార్ తరహ కుటగణన చేపట్టి బీసీలకు న్యాయం చేయాలన్నారు. కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేసి ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్ బెల్లంకొండ నాగేశ్వర్‌రావు, గుండాల మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేశ్, నాయకులు గడ్డం రాములు, గడ్డం భద్రయ్య పాల్గొన్నారు.



## సింగరేణిలో అప్రెంటిషిప్ శిక్షణ పొందుటకు దరఖాస్తుల ఆహ్వానం

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

ఐటిఐ శిక్షణ పొందిన యువతీ యువకులు సింగరేణిలోని 11 ఏరియాలలో అప్రెంటిషిప్ చేసేందుకు ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, ప్రాజెక్టు ప్రభావిత, పునరావాస గ్రామాల యువతి యువకుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఏరియా జీఎం జాన్ ఆనంద్ పేర్కొన్నారు. మినస్టిరీ ఆఫ్ స్కిల్ డెవలప్‌మెంట్, ఎంటర్ప్రెన్యూర్షిప్



(యం.ఎస్.డీ.ఈ) రీజినల్ డైరెక్టర్ ఆఫ్‌స్కిల్ డెవలప్మెంట్ ఎంటర్ప్రెన్యూర్షిప్ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థ నందు నేషనల్ అప్రెంటిషిప్ ప్రమోషన్ స్కీమ్(యన్.ఏ.పీ.ఎస్) వెబ్ పోర్టల్ నందు ముందుగా అభ్యర్థులు తమ వివరాలను పొందుపరచవలెను, తదుపరి సింగరేణి సంస్థ వెబ్ పోర్టల్ నందు అర్హత వివరాలను పొదుపరుచవలెనని తెలిపారు. అనంతరం దరఖాస్తులను ఈ నెల 24వ తేదీలోపు ఏరియాలోని ఎంవీటీసీ కార్యాలయం నందు అందజేయాలన్నారు. రెండు సంవత్సరాలు ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్డులకు 8050 మరియు ఒక సంవత్సరం ఐటిఐ పూర్తి చేసిన అభ్యర్థులకు 7700 వారి మస్టర్ల అధారంగా వేతనం చెల్లించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తి గల వారు ఈ సదవకావాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## తెలంగాణ సాయుధ వీరవనిత ఐలమ్మ

**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**

తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి పేద ప్రజల పక్షాన నిలబడ్డ మహనీయురాలు చాకలి ఐలమ్మ అన్ని సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకుని చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో



ఎట్టి చాకిరి బానిసత్వాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ పోరాట వీరవనితగా పేరుగాంచిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి పటిమని ఆదర్శంగా తీసుకుని నేటి మహిళలు సమాజంలోఎదుర్కొంటున్న సమస్యపై తిరగబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పూనెం కుమార్, అజ్మీర బిచ్చ, బుర్ర వెంకన్న, ఆవుల కిరణ్, సూర్నపాక రామ్మూర్తి , శ్రీరామ్, కోటయ్య, ధర్మన్న, తులిస్యా, ఇస్లావత్ కోటేశ్, గాంది పాల్గొన్నారు.

## మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ

**టేకులపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

భూమికోసం, వెట్టిచాకిరి, విముక్తి కోసం పోరాడి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని టేకులపల్లి తహశీల్దార్ నాగభవాని అన్నారు. మంగళవారం టేకులపల్లి తహశీల్దార్ కార్యాలయంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి సిబ్బందితో కలిసి నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణలో భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది రత్తయ్య, రమేష్, వెంకటేశ్వర్లు దీపక్ పాల్గొన్నారు.




## కోయగూడెం ఓసి - 3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే ఇవ్వాలి

### అరబిందో కంపెనీ టెండర్ రద్దు చేయాలి.

**టేకులపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

కోయగూడెం ఓసి 3 బ్లాక్‌ను సింగరేణి సంస్థకే కేటాయించాలని, అరబిందో కంపెనీ టెండర్ రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్‌లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం



కార్యాలయంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని నిర్వహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని విమర్శించారు. కోయగూడెం ఓసి 3 కోసం భూ సర్వే నిర్వహించారని, పర్యావరణ అనుమతుల కోసం వేచి ఉన్న సమయంలో ఈ బొగ్గు బ్లాకు వేలం వేయడం దుర్మార్గమని అన్నారు. ప్రైవేటు కంపెనీలు తమ ఇష్టారాజ్యంగా బొగ్గు తవ్వకాలు, రవాణా చేస్తారని ఇది ప్రజల ప్రాణాలతో చెలగాటమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం పోరాటం చేయాలని కోరారు. లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు ఉద్ధృతం చేస్తామని తెలిపారు. రుణమాఫీ రుణం తీసుకున్న రైతులందరికి ఇవ్వాలని అనేక మంది రైతులు ఎదురు చూస్తున్నారని దరఖాస్తుల పేరుతో తాత్సారం చేయకుండా వెంటనే రుణమాఫీ డబ్బులు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, మండల కమిటీ సభ్యులు కడుదుల వీరన్న, కుంజ రమేష్, పూనెం స్వామి, పూనెం చంద్రశేఖర్, దొడ్డ సావిత్రి పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు జిల్లా జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయండి.

**టేకులపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :**

ఈనెల 12న పాల్వంచ పట్టణంలో జరిగే జిల్లా జనరల్ కౌన్సిల్‌ని జయప్రదం చేయాలని పిడిఎస్‌యు జిల్లా కోశాధికారి జె.గణేష్ టేకులపల్లిలో పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్‌కు విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు సహకరించి విజయవంతం చేయాలని, గత 50 సంవత్సరాలుగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం శాస్త్రీయ విద్య సాధనకై, సమసమాజ స్థాపన లక్ష్యంగా పోరాడుతూ విద్యారంగంలో కనీస మౌలిక సదుపాయాలపై, సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు నిర్వహిస్తుందని అన్నారు. అశాస్త్రీయ భావజాలాలతో నిండిన విద్యావ్యవస్థ విద్యార్థులను బానిసలుగా ప్రైవేటు, కార్పోరేట్ విద్యా వ్యవస్థకు పెద్ద పీఠం వేస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను సమస్యలకు నిలయాలుగా మారుస్తున్నారని ఇలాంటి తరుణంలో జరుగుతున్న ఈ కౌన్సిల్‌లో అనేక అంశాలను చర్చించి సంస్థ భవిష్యత్ కార్యాచరణకై నిర్వహిస్తున్న కౌన్సిల్‌కి అన్ని వర్గాల ప్రజలు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వర్షిణి, శ్రీజ, అనూష, రాజేశ్వరి, ప్రియాంక, మేఘన, భరత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## వీర వనిత చాకలి ఐలమ్మ: ఎమ్మెల్యే జారె

*దమ్మపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

వీర వనిత, తెలంగాణ ముద్దుబిడ్డ చిట్యాల ఐలమ్మ(చాకలి ఐలమ్మ) అని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని గండుగులపల్లి ఎమ్మెల్యే



క్యాంప్ కార్యాలయంలో వీరనారి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జారె ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఈ తరానికి ఆదర్శదాయకం అని అన్నారు. అనంతరం ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి పలు సమస్యలపై వచ్చిన వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రతీ ఒక్కరి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సాధ్యమైన ప్రతీ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు.

## పాఠశాలలను సందర్శించి ఎమ్మెల్యే జారె

### ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం


### అంకిత భావంతో పనిచేసి మంచి ఫలితాలు సాధించాలి

*దమ్మపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో గల ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం సందర్శించారు. ఈ



సందర్భంగా పాఠశాలలో పరిసరాలను, తరగతులను పరిశీలించారు. అనంతరం హైస్కూల్‌లో ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను చిన్నతనంలో ఈ పాఠశాలలోనే చదువుకున్నానని నేడు ఈ స్థాయిలో తాను ఉన్నానంటే ఆ రోజుల్లో చదువుచెప్పిన గురువుల ప్రోత్సాహం చాలా విలువైందని తన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధించే సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించవద్దని అన్నారు. మొబైల్ వినియోగం వలన విద్యార్థులకు తీరని నష్టం జరుగుతుందని కావున వాడద్దని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతీ పాఠశాల, కళాశాలకు నేటి నుండి ఇది వర్తిస్తుందని ముందుగా ఈ పాఠశాల నుండే ఈ కార్యక్రమం మొదలు పెట్టాలని అన్నారు. ఉపాధ్యాయులతో సెలఫోన్ వాడమని తీర్మానం చేపించారు. అదే మాదిరి ప్రతీ ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించి నియోజకవర్గాన్ని విద్యారంగంలో ముందుంచాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన మద్యాహ్నభోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సిపిఎం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సభ

*దమ్మపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సా ్థనిక సుందరయ్యభవన్‌లో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ



39వ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ తెలంగాణలో భూస్వాములు, పటేల్, పట్వారీలకు ధీటుగా నిలబడి ఆత్మగౌరవ పోరాట నినాదాన్ని వినిపించిందన్నారు. దుర్భర బ్రతుకులకు చరమగీతం పాడేందుకు నడుం బిగించి దొరలను ఉరికించిన వీర వనిత అని తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని పోరాటాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన పోరాట యోధురాలు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పిట్టల అర్జునరావు, దొడ్డా లక్ష్మినారాయణ, మొరంపూడి శ్రీనివాసరావు, పెనుబల్లి నానారావు, కేశవరావు, పిల్లి నాయుడు, సత్యం, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌బిఐ క్విజ్‌పై ఎజి విద్యార్థులకు అవగాహన

*అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

రిజర్వ్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా 90 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఆన్‌లైన్ క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు



ప్రకటించింది. ఈ నేపథ్యంలో స్థానిక వ్యవసాయ కళాశాలలో సెంటర్ ఫర్ ఫైనాన్షియల్ లిట్రసీ కౌన ్సలర్స్ వి అంజిబాబు, డి చంటిల ఆధ్వర్యంలో ఆర్‌బిఐ క్విజ్‌పై మంగళవారం అవగాహన కల్పించారు. ఆసక్తి ఉన్న వారు ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకుంటే స్టేట్, జోనల్, ఫైనల్ దశల్లో పోటీలు జరిపి ప్రథమ, ద్వితియ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపారు. కావున అండర్ గ్యాడ్యుయేట్ చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

*అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:*

రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ (చిట్యాల ఐలమ్మ) 39వ వర్ధంతిని నిర్వహించారు. పట్టణ ప్రధాన సెంటర్‌లో సాయితేజ ప్రింటర్స్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ క్రమంలో పలువురు మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిని తెలంగాణ వీరనారీమణి సాయుధ పోరాట యోధురాలు, మన తెలంగాణ ముద్దుబిడ్డ ఐలమ్మ అని అన్నారు. ఐలమ్మ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ రజక వృత్తిదారుల సంఘం ప్రెసిడెంట్ బుక్కూరి బుజ్జిబాబు, గుమ్మడి ఆదినారాయణ, గాడిచర్ల శ్రీనివాసరావు, పల్లంటి రాంసాయి, గుమ్మడి అప్పన్న, తలుపుల నాగేశ్వరావు, రాయల కృష్ణ, పోలిరాజు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.






## రెండు నెలల్లో సింగరేణి బాధితులకు న్యాయం చేయండి

### సింగరేణి యాజమాన్యంతో పోరాటానికైనా సిద్ధం - ఎమ్మెల్యే

### కిష్టారం ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటా - ఎమ్మెల్యే

*సత్తుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం, కిష్టారం గ్రామంలోని ఎస్సీ , బీసీ కాలనీల్లోని నివాసం ఉంటున్న ప్రజలు కిష్టారం ఓపెన్ కాస్టులోని జరుగుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌లకు ఎక్కడ ఇళ్లు కూలిపోతాయోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్నామని గత కొన్నేళ్ల నుండి సింగరేణి అధికారుల చుట్టూ తిరుగుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని, ఇటీవల కురిసిన వర్షాల వల్ల తడిచి బాంబ్ బ్లాస్టింగ్‌ల వల్ల ఇండ్లు కూలిపోయాయని, ఆ సమయంలో ఎవరూ లేక పోవడం వల్ల ప్రాణ నష్టం జరగలేదని, పై కాలనీలకు చెందిన బాధితులు ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్‌ల ముందు తమ గోడు వెల్లబుచ్చుకున్నారు. గత వారం రోజుల నుండి తుఫాను ప్రభావంగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇళ్లల్లోకినీరు చేరడమే కాకుండా , ఇళ్లు తడుస్తుండటం వల్ల నానా అవస్తలు పడుతున్నామని దీనికి తోడు కిష్టారం ఓపెన్‌కాస్టు బాంబ్ బ్లాస్ట్ కారణంగా ఇళ్లు సైతం కూలిపోయాయని, గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లోని పునరావాస కేంద్రాల్లో నివాసం వుంటున్నామని,బీసి, ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు మంగళవారం ఆ గ్రామం సందర్శనకు వెళ్లిన ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు, కిష్టారం, జేవీఆర్ ఓసీల పీవోలు ఎంవి . నర్సింహారావు, ప్రహ్లాద్, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్‌ల ముందు వారు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి దంపతులు మరియు సింగరేణి అధికారులతో కలిసి సింగరేణి ప్రభావం వల్ల దెబ్బతిన్న ఇళ్లల్లో స్వయంగా ఇంటింటికి వెళ్లి పరిశీలించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఆనాడు మాజీ ఎమ్మెల్యే మోసపూరితమైన మాటలు చెప్పి మాకు పక్కా ఇళ్లు నిర్మించకుండా మోసం చేయడం వల్ల నేడు ఈ బాంబ్ బ్లాస్టింగ్‌కు ఇళ్లు కూలిపోవడంతో నిలువ నీడ లేకుండా పునరావాస కేంద్రాల్లో బిక్కు బిక్కుమంటూ నివాసం ఉండాల్సి వస్తుందని ఎమ్మెల్యే దంపతులు, మరియు సింగరేణి యాజమాన్యానికి బాధితుల వివరించారు. కిష్టారం గ్రామ ప్రజలు బాంబ్ బ్లాస్టింగ్ వల్ల పడుతున్న ఇబ్బందులను తాను ఎమ్మెల్యేగా గెలిచిన దగ్గరి నుండి తొలిసారిగా అసెంబ్లీలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని, వారికి శాశ్వతమైనటువంటి ఇళ్లు ఏర్పాటు చేయాలని మొదటి నుండి ప్రభుత్వం మ రియు సింగరేణి యాజమాన్యంతో మాట్లాడుతున్నాని ఎమ్మెల్యే డా. రాఘమయి వారికి వివరించారు. సింగరేణి యాజమాన్యానికి సైతం రెండు నెలల్లో బాధితులకు న్యాయం చేయకపోతే సింగరేణి యాజమాన్యంతో బాధితుల తరుపున ముందుండి పోరాటం చేయడానికి సిద్దంగా ఉన్నానని కిష్టారం ప్రజలకు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ దంపతులు హామీ ఇచ్చారు.కిష్టారంలో బాంబ్ బ్లాస్టింగ్ వల్ల దాదాపు 155 ఇళ్లు వరకు దెబ్బతిన్నాయని, వారి అందరికీ పక్కా ఇళ్లు సింగరేణి యాజమాన్యం నిర్మించి తీరాల్సిందేనని ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రులైన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రావు, తుమ్మల నాగేశ్వరరావు, సింగరేణి సిఎండి దృష్టికి తీసుకెళ్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యోగీశ్వరరావు, సిఐ కిరణ్, ఏఎంసి ఛైర్మన్ దోమ ఆనంద్, ఎస్‌వోటు జిఎం కోటిరెడ్డి, ఏజిఎం సివిల్ రామకృష్ణారావు, ఎస్ఈ సివిల్ రవి కుమార్, కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరకుళ్ల అప్పారావు, కాంగ్రెస్‌నాయకులు కొలపనేని ధనుంజయ్, ఉడతనేని పప్పారావు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.



# బాధితులకు గౌస్ ఉద్దీన్ భరోసా

## మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో దుప్పట్ల పంపిణీ

*కారేపలి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

సంపాదించిన దాంట్లో సంతృప్తి చెందని వారు కొందరైతే ఉన్నదాంట్లో పరులకు సహాయం చేసేవారు మరికొందరు. ఈ కోవలోకి చెందినవారు జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసుద్దీన్ ఆపద వస్తే ఇరుగు పొరుగు



వారే ఆరడుగుల దూరం పోయే రోజులువి. తోటి వారికి సాయం చేయడం పక్కన పెడితే కనీసం వారికి ఎదురు కూడా పడరు అలాంటిది ఆపదలో ఉన్నామంటే తానున్నానంటూ భరోసానిస్తూ బాధిత కుటుంబాలను ఆదుకోవడంతో ముందువరుసలో ఉన్నారు గౌసుద్దీన్ నిత్యం ప్రజలతో ఉంటూ వారి అవసరాలను గుర్తిస్తూ బాధితుల కుటుంబాలను ఆదుకోవడమే తన లక్ష్యం గా పనిచేస్తున్నారు. బాధితుల ఇండ్లకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శిసూ తనకు తోచిన సాయం చేస్తున్నారు. ఇటీవల కురిసిన భారి వర్షాల నేపథ్యంలో ఇండ్లు కూలి, కూళి పనులకు వెళ్తూ జీవనం సాగించే 80 మందికి వైరా మాజీ శాసనసభ్యులు ఆదేశాలతో మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఇటీవలే నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఆయన దుప్పట్లను కూడా పంపిణీ చేయడం హర్షణీయమని బాధితులు గౌసుద్దీన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వరదల ప్రభావం ఇతరత్రా కారణాలతో తీవ్ర ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు తనకు తోచిన సాయం చేస్తున్నానని గౌసుద్దీన్ తెలిపారు.

# తహాశీల్దార్ కార్యాలయంలో.వరద బాధితులకు నష్టపరిహారం అందజేత

*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

ఇటీవల కురిసిన వర్షాలతో నష్టపోయిన బాధితులకు మంగళవారం మండల తహాశీల్దార్ కార్యాలయంలో నష్టపరిహారాన్ని అందజేశారు. కారేపల్లి గ్రామంలోని భరత్‌నగర్ కాలనికి చెందిన చలివేంద్రం లక్ష్మీనారాయణ మండల పరిధిలోని పంతులు నాయక్ తండాకు చెందిన భూక్యా సాలి, నడిమూరుకు చెందిన దుద్దిళ్ళ లలితమ్మ, సామ్యతండాకు చెందిన అజ్మీర విజయ, అజ్మీరా భారతిల ఇళ్ళు వర్షానికి కూలిపోయాయి. ఈ విషయాన్ని బాధితులు మంలాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళడంతో అధికారులు సర్వే చేసి నివేదిక పంపడంతో ప్రభుత్వం బాధితులకు నష్టపరిహారాన్ని విడుదల చేసింది. ఒక్కొక్కరికి రూ. 16,500లు చొప్పున నష్టపరిహారాన్ని తహాశీల్దార్ సంపత్‌కుమార్ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సామినేని నర్సింహారావు కార్యాలయ సిబ్బంది పాషా, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కను నరికితే చర్యలు తప్పవు

## 5 వేల రూ జరిమానా చెల్లింపు

## గ్రామపంచాయతీ అభివృద్ధిలో సహకరించాలి

## పంచాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్

*కారేపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేస్తే చట్టరీత్యా శిక్షార్హులవుతారని కారేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి తిలక్ కిషోర్ అన్నారు ఆర్ అండ్ బి పరిధిలోని మల్టి లేయర్ ఎవెన్యూ ప్లాంటేషన్ కు సంబంధించిన సుమారు మూడు సంవత్సరాల వయసు గల మొక్కను అనుమతులు లేకుండా నరికివేసిన లకావత్ గణేష్, ఎనికే ఉపేందర్ లకు శుక్రవారం 5000 రూపాయలు జరిమానా విధిస్తూ నోటీసులు జారీ చేశారు కాగా సదరు వ్యక్తులు సోమవారం గ్రామ పంచాయతీలో జరిమానాను చెల్లించి రశీదులను పొందారు. ఈ సందర్భంగా కార్యదర్శి తిలక్ కిషోర్ మాట్లాడుతూ.... ఇలాంటి చర్యలకు ఎవ్వరు పాల్పడొద్దని ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే జరిమానాలు భారీగా విధిస్తామని, దీంతో పాటుగా వారిపై పంచాయితీరాజ్ చట్టం 2018ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.



# దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ

*కారేపల్లి,సెప్టెంబర్ 10,, ప్రభాతవార్త :*

ఆనాడు దొరల ఆగడాలను ఎదిరించి వీరోచితంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని జిల్లా రజక సంక్షేమ సంఘం అధ్యక్షులు జూపల్లి కృష్ణ మంగళవారం పేర్కొన్నారు. మండల కేంద్రమైన కారేపల్లిలో చాకలి ఐలమ్మ



వర్దంతి వేడుకలను జూపల్లి కృష్ణ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొంగు నడుముకు చుట్టి కొడవలి చేపటిన్ట నైజాం సర్కారుతో పాటు విసూ్నర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్యశాలిగా పేరుు గాంచిందన్నారు. భూమి కొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాళ్ళూరు ప్రభాకర్, గడ్డం కోటి, చెరుకూరి వీరభద్రం, తుఫాకుల దరుగులు, జూపల్లి లాలయ్య, రేగళ్ళ మంగయ్య, టి విజయ్, టి మంగపతి, పోతు శ్రీరాములు, సీపీఎం నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు, కే నరేంద్ర, వజ్జా రామారావు, కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరటోని, ఎండి అనిఫ్, షేక్ మజిద్‌పాషా, బీఆర్ఎస్ నాయకులు షేక్ గౌసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి సక్రమంగా ఉపయోగించుకోవాలి

## కాంగ్రెస్ నేత దయాకర్ రెడ్డి

*కారేపల్లి,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న కుటుండాలకు చేయూత నిచ్చేముఖ్యమంత్రి సహాయనిది పథకాన్ని పేదప్రజలు ఉపయోగి ంచుకోవాలని రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి మేనల్లుడు దయాకర్ రెడ్డి అన్నారు ఖమ్మం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో కారేపల్లి మండలం గంగారం తండా వాసి బి. రోహిత్ మాణిక్యారం గ్రామం డి మమత కు సీఎంఆర్ఎఫ్



చెక్కులూ 90 వేల రూపాయల చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందలాది కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ ను సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు పేద కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడేందుకు ఈ పథకం ఎంతో సహకరిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతి రావు మల్లెల నాగేశ్వరరావు గుగులోతు సంతోష్ నాయక్ తోగర శ్రీను డేగల ఉపేందర్ భూక్యా గణేష్ అజ్మీరా చిట్టిబాబు భూక్యా ప్రేమ్ నునవత్ మంగులాల్ సుధీర్ రాందాస్ మానిక్యారం నాయకులు ధరవత్ వీరన్న డి వికాస్ పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు రజకుల ఘననివాళి

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*

మంగళవారం వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని నాగినేని ప్రోల్ రెడ్డిపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని రజక నాయకులు పాల్గొని ఐలమ్మకి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు, కొండపల్లి రాంబాబు, శ్రీను, చంచలపు రాములు, చంచలపు సీతయ్య, సత్తెనపల్లి రమణయ్య, నగర్ కంటి సుబ్బయ్య, పగిళ్ల రమేష్, చంచలపు రాజయ్య, చంచలపు సుబ్బయ్య, నిమ్మల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




# అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

## వరద ప్రాంతాల్లో ఆస్తి నష్టం నివేదిక ఇవ్వాలని ఆదేశం

*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో ఇటీవల గుర్తించిన భారీ వర్షాలకు వరద ముంపుకు దెబ్బతిన్న ప్రాంతాలపై నియోజకవర్గ స్థాయిలోని అన్ని శాఖల అధికారులతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మండలాల్లో



వరద ముంపుకు దెబ్బతిన్న పంచాయతీరాజ్ ఆర్‌అండ్‌బి రహదారులు బిల్డింగులు ముంపు గురైన కుటుంబీకులు ఆస్తులు నష్టంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాకు వరద ముంపులో ఎంతవరకు నష్టం జరిగిందో అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని కోరారు. అధికారులు మండలాల స్థాయిలో అంచనా వేసి సమగ్ర నివేదిక అందించాలని కోరారు. వైరా నియోజకవర్గంలో వరద ముంపుకు గురైన కుటుంబాల ఆదుకునేందుకు ఆమని ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో రూ.3లక్షలు విలువైన నిత్యవసర ఎమ్మెల్యేకు అందజేశారు. వీటిని మండలాల వారీగా పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో మండల అధికారులు, పార్టీ నాయకులు, ఫౌండేషన్ నిర్వాహకులు, ఆమని ప్రధాన కార్యదర్శి అక్బర్, జాయింట్ సెక్రటరీ వెంకటరెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

# వైరా గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ వితరణ

*వైరా, సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లయన్ జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, వరలక్ష్మి దంపతుల పెళ్లిరోజు, జోన్ చైర్మన్ వుంద్రు వరలక్షినమ పుట్టినరోజు, వుంద్రు అజయ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా వైరాకి చెందిన ఎస్.కీర్తికి కుట్టుమిషన్ అందించారు. అనంతరం కేక్ కట్ చేశారరు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్‌కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ కుట్టుమిషన్ అందించడం ద్వారా మహిళలకు జీవనోపాధి కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజెఎస్ లగడపాటి ప్రభాకర్‌రావు, గంగవరపు కిషన్,ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా సభ్యులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడీ కేంద్రాల్లో ముమ్మరంగా పోషణ అభియాన్ కార్యక్రమాలు

**తల్లులు, పిల్లలకు బలవర్ధకమైన పోషకాహారం ఇవ్వండి**

**సీడీపీవో కనకదుర్గ**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 10, (ప్రభాతవార:*

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పోషణ అభియాన్ మాసంలో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి, వేంసూరు మండలాల్లోని సత్తుపల్లి ,రుద్రాక్షపల్లి, అయ్యగారిపేట, గంగారం, కిష్టారం, వేంసూరు, వెంకటాపురం, బీరాపల్లి సెక్టారుల పరిధిల్లోని కేంద్రాల్లో సీడీపీవో కనకదుర్గ ఆధ్వర్యంలో ముమ్మరంగా కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్త్రీ,శిశు



సంక్షేమశాఖ మంత్రి దనసరి సీతక్క సూచనల మేరకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు అందిస్తున్నటువంటి బలమైన పోషకాహారాలు తల్లులకు, పిల్లలకు అదించే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయా కేంద్రాల టీచర్లకు సీడీపీవో కనకదుర్గ సూచించారు. పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రాల్లోని పిల్లలకు ప్రీ స్కూల్ గురించి , తల్లులకు పోషకాహారాల విశిష్టతను వివరిస్తూ గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి ప్రతిజ్ఞ చేయిస్తున్నారు. ప్రతి రోజు కేంద్రాల్లో మధ్యాహ్నం భోజనాన్ని మరియు తల్లులకు, పిల్లలకు కో డిగుడ్లు అందించాలని, అదే విధంగా పిల్లల యొక్క బరువులు తూసి బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి వారికి బలమైన ఆహారం, పోషక పదార్థాలను అందించాలని ఈసందర్భంగా సీడీపీవో ఆయా కేంద్రాల టీచర్లను కోరారు. గర్భిణీ స్త్రీలు, మరియు బాలింతలకు ప్రభుత్వం అందిస్తున్నటువంటి పోషకాహారాలను వారికి అందిచాలని, గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. గంగారం సర్కిల్ పరిధిలోని సూపర్ వైజర్ గంగాజలం ఆధ్వర్యంలో గంగారం, రామగోవిందాపురం అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం పోషణ అభియాన్ మాసం కార్యక్రమాల్లో భాగంగా తల్లులు, పిల్లలచే ర్యాలీలు నిర్వహించి సీడీపివి ప్రతిజ్ఞలు చేయించారు. అనంతరం ఖమ్మంలో వరద బాధితులకు సీడీపీవో కనకదుర్గ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ చిన్నారులచే విరాళాలు సేకరించారు. పోషణ అభియాన్ మాస కార్యక్రమంలో ఆయ సెక్టారుల సూపర్‌వైజర్లు అయిన సుజాత, రమాదేవి, మహాలక్ష్మి, గంగాజలం, రజని, కమల, వసంత, భవానీల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ఈ మాసోత్స వ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# ఛత్తీస్‌ఘడ్ వలసదారులకు దుప్పట్లు పంపిణి

*పెనుబల్లి, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త*

మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో నివాసముంటున్న ఛత్తీస్‌ఘడ్ వలసదారులకు ఆర్/జిఏ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం



దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చోడవరం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె. నన్నేసాహెబ్, భోగి అంజి, కణితి సత్యనారాయణ, టీఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు ఉపాధ్యాయుడు దంతాల సుధాకర్

*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

ఖమ్మం వరద బాధితుల సహాయార్థం మండల పరిధిలోని చెన్నూరు గ్రామపంచాయితీకి చెందిన ఎంపిపి పాఠశాల ఉపాధ్యాయులు దంతాల సుధాకర్ వినూత్న రీతిలో బట్టలు సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఆదర్శప్రాయుడు అనిపించుకుంటున్నారు. మంగళవారం అధికారుల అండదండలతో కల్లూరు పట్టణంలో ఖమ్మం వరద బాధితులకు బట్టల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో అభినందనీయం అని మండల ప్రజలు ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.

# సిపిఎం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి సభ

*తల్లాడ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

తల్లాడ సిపిఎం కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు ఐలమ్మ వర్ధంతిను ఘనంగా నిర్వహించారు. శీలం సత్యనారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించిన అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల ఇంఛార్జి మాదినేని రమేష్ పాల్గొని మాట్లాడుతూ ఈనాడు రాజకీయ లబ్ది కోసం ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ, ముస్లిం పోరాటంగా చిత్రీకరించే ప్రయత్నం బిజెపి చేస్తుందని, ఆ పోరాట కాలంలో బిజెపిపార్టీ లేదని అన్నారు. ఆనాడు బిజెపి మాత్ర సంస్థ ఆర్‌ఎస్‌ఎస్ మాత్రమే ఉందని అన్నారు. సాయుధ పోరాటాన్ని రాజకీయ లబ్ది కోసం టీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలో తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నాయని, ఆనాడు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో జరిగిన ఈ పోరాటానికి సజీవ సాక్ష్యం నాటి అమర వీరుల త్యాగాలేనని, భూమికోసం, భుక్తి కోసం సాగిన పోరాటంలో అనేక మంది అమరులయ్యారని, అనేక గ్రామాల్లో ఇప్పటికీ వారి స్థూపాలు గుర్తులుగా మిగిలిపోయాయన్నారు. ఈ సభలో సీనియర్ నాయకులు తాతా భాస్కరరావు, మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, నల్లమోతు మోహన్‌రావు, శీలం ఫకీరమ్మ, చల్లా నాగేశ్వరరావు, కళ్యాణపు కృష్ణయ్య, పులి కృష్ణయ్య, షేక్ నన్నేసాహెబ్, కట్టా దర్గయ్య, సూరంపల్లి గోపాలరావు, రాజబోయిన సైదులు, వంగూరి లోకేశ్వరరావు, సాయిని ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.






# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి- ఏఐటీయూసి

*కల్లూరు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికులకు రూ. 10 వేల వేతన హామీను కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేయాలని కోరుతూ మంగళవారం కల్లూరు రెవెన్యూ



డివిజన్ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు ధర్నా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీను ప్రభుత్వం జీవో ఇచ్చి వేతనాన్ని పెంచాలని, మెనూ ఛార్జి రూ. 25లు ఇవ్వాలని, ప్రభుత్వమే సరుకులు సరఫరా చేయాలని, కోడిగుడ్డుకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ప్రమాద, ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆర్డిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, నాయకులు దయాకర్‌రావు,కుటుంబరావు, కార్మికులు రమ్య, నగేన, హాలీంబి, మారెమ్మ, ఈశ్వరమ్మ, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*పెనుబల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి మంగళవారం మండల కేంద్రమైన పెనుబల్లిలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ అధ్యక్షులు పంతంగి వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ప్రజా సంఘాల నాయకులు పాల్గొని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, బి. కోటేశ్వరరావు, కాటినేని శ్రీనివాసరావు, తడికమళ్ళ చిరంజీవి, తాండ్ర రాజేశ్వరరావు, నాగమణి, కండె సత్యం, మల్లెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# రాష్ట్రానికే ఆదర్శం చాకలి ఐలమ్మ


**39వ వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే డా. రాఘుమయి**

*సత్తుపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

వివక్ష, అణచివేత వ్యతిరేకంగా స్వేచ్ఛా స్వాంతంత్రాల కోసం పోరాడి బహుజనుల కులాల కీర్తిని పతాక స్థాయికి చేర్చిన గొప్ప వ్యక్తి చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి లోని ప్రధాన రహదారి పక్కనే ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే దంపతులు డా. మట్టా రామమయి, దయానందలు గజ మాలతో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సీపీఎం, సిపిఐ ఉద్యోగ సంఘాలతో పాటు ఎంఆర్‌పిఎస్, మైనార్టీలు, మాలమహానాడు వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గత బీఆర్ఎస్ నాయకులు ఐలమ్మ పోరాటంతోనే తెలంగాణ సాధించామని గొప్పలు చెప్పి ఆమె ఆశయాలను నెరవేర్చలేదని, కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల కోసం పని చేస్తుందని, చాకలి ఐలమ్మ ఆశయాలు ముందుకు తీసుకెళ్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. రాఘమయి,దయానంద్, డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు అన్నారు. ప్రభుత్వం త్వరిత గతిన కుల గణను చేపట్టాలని, తద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీపిఐ, సిపిఎం నాయకులు దండు ఆదినారాయణ, పాండు, పట్టణ రజక సంఘం అధ్యక్షులు వీరవాడ నాగభూషణంల ఆధ్వర్యంలో దోబి ఘాట్‌లో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పింగిలి శామ్యూల్, మాలమహానాడు నాయకులు సుదర్శన్,రిటైర్డు ఉద్యోగుల నాయకులు వైకుంఠ రావు, బీసీ సంఘం నాయకులు మల్లెల శ్రీనివాస్, రజక సంఘం నాయకులు నిమ్మగడ్డ శ్రీకాంత్, టోపి శ్రీను, ఐఎన్‌టియుసి నాయకులు బాలాజీ , కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**గంగారంలో ఐలమ్మ వేడుకలు :**

మండల పరిధిలోని గంగారం గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలో వీరభద్ర రజక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండపల్లి పాల్గొనుడు, కావేటి అప్పారావుల ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి మంగళవారం ఘనంగా నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన మహా వీర వణిత చాకలి ఐలమ్మ అని సంఘం నాయకులు పాల్గొనుడు, కావేటి అప్పారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలి

**-మాజీ ఎంపిపి రచ్చా, సిపిఎం జోన్ బాధ్యుడు పగిడికత్తుల పిలుపు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పై పోరాడాలని నేలకొండపల్లి మాజీ ఎంపిపి, మండల సిపిఎం నాయకుడు రచ్చా నర్సింహారావు, సిపిఎం జోన్ బాధ్యుడు పగిడికత్తుల నాగేశ్వరరావు




పిలుపు నిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా మంగళవారం చెన్నారం గ్రామం లోని అమరవీరుల స్థూపం వద్ద గ్రామ సిపిఎం మహసభ ఆగ్రామ సిపిఎం నాయకుడు పుసులూరి భాస్కరరావు అధ్యక్షతన జరిగింది. తొలుత సిపిఎం జండాను ఎగురవేసారు. ఈ సందర్భంగా జరిగిన సభలో రచ్చా నర్సింహారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందని ధ్వజమెత్తారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు బ్యాంక్‌లతో ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షలు రుణమాఫీ చేయాలని, అకాల వర్షాలు, వరదలతో పంటలు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేసారు. తెలంగాణ సాయుధ పోరాటంలో మచ్చా, వీరయ్య నాయకత్వంలో పోరాడి అమరులైన బాగం వీరయ్య, మునునూరి వెంకటనారాయణ, కొడాలి సుబ్బారావు, కట్టెబోల కోదండం పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యులు కావాలని వారు చెప్పారు. ఈ సందర్భంగా చెన్నారం గ్రామ సిపిఎంశాఖ కార్యదర్శిగా నెల్లూరి నాగేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహసభలో సిపిఎం మండల నాయకులు బండారుపల్లి వెంకటేశ్వరరావు, పుసులూరి భాస్కం రావు, పుల్లయ్య, వెంకటయ్య, జగనా న్ధం, మాధవరావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**-పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*

ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిలువ ఉన్న నీటిని పారబోయాలని నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. మన ఆరోగ్యం-మన చేతుల్లో కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేలకొండపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రాజారామ్‌పేట, మంగాపురం, అజయ్‌తండా గ్రామాలలో హెల్త్ క్యాంప్‌లను నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు తీసుకోవాల్సి న జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఇంటి ఆవరణలలో వర్షపు నీటిని తొలగించాలని, కూలర్‌లలో ఉన్న నిలువ నీటిని పారబోసి ఎండలో ఉంచాలని చెప్పారు. నిల్వ ఉండే నీటిలో దోమలు పెరుగుతాయని, తద్వారా డెంగ్యూ జ్వరాలు వస్తాయని ఆయన చెప్పారు. నిల్వ నీరు, మురుగునీరు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని, త్రాగుటిని కాచి చల్లార్చిన మంచినీరు త్రాగాలని ఆయన పలు ఆరోగ్యపరమైన సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పిహెచ్‌సి సూపర్‌వైజర్‌లు చంద్రశేఖర్, బి.వీరన్న, ఏఎన్ఎంలు రోహిణి, శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి హరి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేటితో దోస్త్ స్పెషల్ అడ్మిషన్ షెడ్యూల్ ముగింపు

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ పరంజ్యోతి వెల్లడి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*

విద్యార్థులు డిగ్రీలో చేరటానికి దోస్త్ స్పెషల్ అడ్మిషన్ షెడ్యూల్ ఈ నెల 11వ తేదీన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగియనున్నదని నేలకొండపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి వెల్లడించారు.



మంగళవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ప్రిన్స్‌పాల్ డాక్టర్ ఆలేటి పరంజ్యోతి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరదల్చిన విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఫీజుగా రూ.400లు చెల్లించాలని చెప్పారు. వెబ్ ఆప్షన్లకు ఈ నెల 11వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఈ నెల 12వ తేదీన స్పెషల్ డ్రైవ్ అడ్మిషన్ సీట్లను కేటాయించనున్నారని ఆమె అన్నారు. విద్యార్థులు ఈ నెల 13వ తేదీ నుంచి 16వ తేదీ వరకు సీటు పొందిన కళాశాలలో స్వయంగా రిపోర్టింగ్ చేసి సీటు రిజర్వ్ చేసుకోవాల్సి ఉంటుందని ఆమె చెప్పారు. మరింత సమాచారం కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆఫీసు వెళ్ళి వివరాలు తెలుసుకోవాలని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

**-మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి నివాళి**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి



చాకలి ఐలమ్మ అని నేలకొండపల్లి మండల బిజెపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ వెల్లడించారు. తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప పోరాటయోధురాలు ఐలమ్మ అని ఆయన కొనియాడారు. తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం నేలకొండపల్లి నందు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పాగర్తి సుధాకర్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## బర్లగూడెంలో వినాయక మండపం వద్ద అన్నదానం

**గణేష్‌నికి ప్రత్యేక పూజలు**

*కామేపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*



కామేపల్లి మండలం బర్లగూడెం గ్రామంలో సూపర్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మంగళవారం అన్నదానం నిర్వహించారు. బానోత్ బాబు, సరిత దంపతులు అన్నదానం నిర్వహి ంచారు. తొలుత ప్రత్యేక పూజలు కూడా గణనాథునికి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బానోతు వీరునాయక్, గ్రామ పెద్దలు శంకర్‌నాయక్, బానోత్ రాంజీ, బానోత్ బాబు, బానోత్ చిన్న, బానోతు లాల్‌సింగ్, సూపర్‌యూత్ కమిటీ సభ్యులు బానోత్ లెనిన్, బానోతు వీరన్న, బానోత్ భాస్కర్, బానోత్ వంశీ, బానోతు దాము, బానోతు ప్రేమ్‌కుమార్, ఆంగోత్ సుధాకర్, బానోత్ కిషోర్, బానోత్ సేటు, బానోత్ నరేష్, భూక్యాప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.






## కాళోజీ, ఐలమ్మల జయంతి, వర్ధంతి వేడుకలను విస్మరించిన అధికారులు

**-ప్రభుత్వ ఆధేశాలు భేఖాతర్ చేసిన మండల అధికారులు**

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త):*

తెలంగాణ ఉద్యమ పోరాట స్ఫూర్తిని రగిల్చిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతిని, తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను జరపడంలో నేలకొండపల్లి మండల



ప్రజా పరిషత్ అధికారులు విస్మరించారు. సోమవారం కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలను, మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారులు నిర్వహించలేదు. తెలంగాణ స్ఫూర్తి ప్రదాతల జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నా ఇక్కడి మండల ప్రజా పరిషత్ అధికారులు నిక్కచ్చిగా భేఖాతర్ చేసారు. నిజాం నిరంకుశత్వాన్ని, అరాచకత్వాన్ని తన కలంతో ధిక్కరించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు, భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మల సేవలను స్థానిక మండల ప్రజా పరిషత్ అధికారులు మరిచిపోయారా, లేక చేయకపోతే ఏమైతదిలే అనుకున్నారో, లేకపోతే ప్రభుత్వ ఆదేశాలే కదా ఏమౌతుంది, ఎవ్వరు పట్టించుకుంటారులే అనుకున్నారో ఏమో మరి... మొత్తం మీద తెలంగాణ మహనుభావులకు ఇక్కడి మండల ప్రజా పరిషత్ అధికారులు అవమానించిన తీరు ప్రజలలో తీవ్ర చర్చనీయంగా మారింది.

**-ప్రభుత్వం నుంచి ఎటువంటి సర్క్యులర్ అందలేదు**

**-ఎంపిడిఓ యం.యర్రయ్య వెల్లడి**

ఈ విషయమై నేలకొండపల్లి ఎంపిడిఓ యం.యర్రయ్యను స్థానిక 'ప్రభాతవార్త' సెల్‌ఫోన్‌లో వివరణ కోరగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు, చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించాలని తమకు ప్రభుత్వం నుంచి ఎటువంటి సర్క్యులర్ అందలేదని ఆయన చెప్పారు.



# వీరవనిత ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



- ఎస్పీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి
- నివాళులర్పించిన అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) పరితోష్ పంకజ్

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:

తెలంగాణ వీరవనిత ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం అని జిల్లా అదనపు ఎస్పీ (ఆపరేషన్స్) పరితోష్ పంకజ్ అన్నారు. ఎస్పీ కార్యాలయంలో తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిట్యాల ఐలమ్మ 1895లో సెప్టెంబర్ 26 జన్మించారని, చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి అన్నారు. వెనుకబడిన కులంలో జన్మించి కులవృత్తే జీవనాధారంగా జీవిస్తున్న ఆమె దళారులతో ఎదురైనా అవమానాలకు ఎదురొడ్డి వారిపై నిర్విరామం పోరాటం చేసి దొరల పాలనకు చరమగీతం పాడిన వీరమహిళ అని అన్నారు. ఆమె పోరాటంలో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, సీఐ శ్రీనివాస్, సైబర్ క్రైం ఇన్‌స్పెక్టర్ జితేందర్, అడ్మిన్ ఆర్ఐ లాల్‌బాబు, ఎంటీవో సుధాకర్, కార్యాలయ ఏవో జయరాజు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు ఘన నివాళి



కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్10 - ప్రభాతవార్త:

చిట్యాల ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఆమె చిత్రపటానికి పూలదండను వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా అన్యాయాన్ని ఎదిరించడంలో ఆమె చూపిన స్ఫూర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, మైనార్టీ సంక్షేమాధికారి సంజీవరావు, పౌరసరఫరాలశాఖ అధికారి రుక్మిణి, మైనింగ్ అధికారి అర్జున్, పరిపాలనాధికారి గన్యా, బీసీ సంఘ నాయకులు ఇంద్రాల దుర్గయ్య, మునలయ్య, అజిత్‌కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో డబ్ల్యూపీఎస్ కమిటీ ఎంపిక : జీఎం శాలెంరాజు

రుద్రంపూర్, సెప్టెంబర్ 10 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలో జీఎం ఆదేశానుసారం ఈ ఏడాది 2024-25 సంవత్సరానికి గాను ఏరియా వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ కో ఆర్డినేటర్, జనరల్ కెప్టెన్, వివిధ స్పోర్ట్స్ కెప్టెన్ల నియామకాల కోసం కమిటీ సమావేశం ఏరియా డీజీఎం శివకేశవరావు సమక్షంలో నిర్ణయించారు. ఈ కమిటీ సమావేశంలో స్పోర్ట్స్ కో ఆర్డినేటర్‌గా జే.రాంబాబు జనరల్ కెప్టెన్‌గా నాగమోహన్ నియమించారు. ఈ కార్యక్రమం లో మల్లికార్జున్‌రావు, ఐఎన్‌టీయూసీ నుంచి ఎండీ రజాక్, స్పోర్ట్స్ హానరరీ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, ఏఐటీయూసీ నుంచి వీరసేత్వామి, గట్టయ్య, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో పౌరసరఫరాలపై సమీక్ష

కొత్తగూడెం కలెక్టరేట్, సెప్టెంబర్10 - ప్రభాతవార్త:



పౌరసరఫరాల విధివిధానాలపై జిల్లా విజిలెన్స్ కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించింది. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ అధ్యక్షతన వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, పౌరసరఫరాలశాఖ విధివిధానాలపై విజిలెన్స్ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల అధికారులతో సమీక్షను నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతు బియ్యం సరఫరాలో ఇబ్బందులు వస్తే పౌరసరఫరాశాఖ పోర్టల్‌లో లేదా అదనపు కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. ప్రభుత్వ వసతిగృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాలకు సరఫరా చేస్తున్న సన్నబియ్యం వివరాలను స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. పౌరసరఫరాశాఖ సరఫరా చేస్తున్న బియ్యం, సరుకులను నిర్దేశించిన వాటికే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కమిటీ సూచించింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి, సంక్షేమశాఖ, విద్యాశాఖ, గిరిజన సంక్షేమం, ఎస్సీ అభివృద్ధి శాఖ, లీగల్ మెట్రాలజీ, పౌరసరఫరాలశాఖ, సీఎస్‌సీఎల్, విజిలెన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## మున్నేరు వంతెనలపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

- పర్యవేక్షించిన అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

నగరంలో కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని మున్నేరు వంతెనలపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నామని అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశ్‌నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పక్కకు జరగడంతో వంతెన మరమత్తులు జరుగుతున్నందు వల్ల రాకపోకలు నిలిపివేసి మళ్లించిన ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రెండు వంతెనలపై పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రించాలన్న ఉద్దేశ్యంతో కాల్వొడ్డు మున్నేరు వంతెన, కరుణగిరి వంతెనపై ట్రాఫిక్ విధులకోసం 26మంది అదనపు పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు వివరించారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మున్నేరు, కరుణగిరి వంతెనలపై ప్రమాదాలు ట్రాఫిక్ జామ్ కాకుండా షిఫ్ట్ డ్యూటీలతో వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు మోహన్‌బాబు, సాంబశివరావు, యస్ఐలు ప్రభాకర్, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై పటిష్ట చర్యలు

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. జిల్లాలో ఎన్ని కేసుల నమోదులు వందశాతం చేపడుతూ వారిని వైద్యఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేది ఉన్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాధికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజు టచ్‌లో ఉండి, వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి చైతన్యంతెచ్చుట జరుగుచున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలివరీ అంచనాలున్నట్లు గుర్తించి వారిపట్ల ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలివరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య ఆరోగ్య సిబ్బంది 108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేది ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 896 వైద్య బృందాలతో 296642 కుటుంబాలను సందర్శించి 1045774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9299 మందికి జ్వరం, 379 మందికి డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65832 మందికి మందులు అందించినట్లు 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాధికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

- గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి
- ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ
- మున్నేరు కాల్వలో ప్రతిమల నిమజ్జనం
- అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

నగరంలోని త్రి టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన అవగాహనా సమావేశంలో అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు సూచించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ సమీపంలోని వినాయక నిమజ్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని మున్నేరు కాల్వలో ప్రతిమల నిమజ్జనంకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. నిమజ్జన ప్రాంతాల్లో వృద్ధులు , పిల్లలు లేకుండా చూసుకోవాలని విద్యుత్ సరఫరాలో నిమజ్జన ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ దీపాలు అమర్చుకోవాలన్నారు. ఈ మార్గంగుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎసిపి రమణమూర్తి, ఎఆర్ ఎసిపి సుశీల్‌కుమార్, త్రీ టౌన్ సిఐ దోమల రమేష్ పాల్గొన్నారు.

